మనం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి
గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం



● వ్యవసాయానికి 24గంటల విద్యుత్ మార్గదర్శం ● రైతుల ముఖాల్లో ఆనందం ● జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్, ప్రతిపక్షాలు ● వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ భూస్థాపితం ● ఉమ్మడి జిల్లాలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో గులాబీ రెపరెపలు ● ఉత్తమ్... ఉత్తర ప్రగల్భాలు మానుకోవాలి ● 60ఏళ్ల పాలన ప్రక్షాళనే కేసిఆర్ లక్ష్యం ● ప్రజలంతా కేసీఆర్ వైపు ● రైతులను పట్టించుకోని కాంగ్రెస్ మాట్లాడటం సిగ్గుచేటు ● మంత్రి జగదీశ్‌రెడ్డి

2లో

సెంటు జాగ పోనివ్వం

- ఆలయ భూమి అన్యాక్రాంతంపై చట్టపరంగా చర్యలు
- దేవస్థానంకు వచ్చే విధంగా చేస్తాం
- చెర్వుగట్టు దేవస్థానం పాలకమండలి ప్రమాణ స్వీకారంలో విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నార్కట్‌పల్లి (మనం న్యూస్) : ఆలయానికి సంబంధించిన భూమి అన్యాక్రాంతం అయిందని, ప్రతి సెంటు భూమి చట్టపరంగా దేవస్థానంకు వచ్చే విధంగా చేసి వినయోగంలోకి, అలయ అభివృద్ధికి వచ్చే విధంగా చూస్తామని విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి చెప్పారు. బుధవారం నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయంకు ఎన్నిక కాబడిన పాలక వర్గం చేత మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి వచ్చిన మంత్రికి మిగతా 2లో...



వాతావరణ పరిస్థితుల నుంచి మొక్కలు కాపాడాలి

రాష్ట్ర హరితహారం ప్రత్యేక అధికారి ఓఎస్‌డీ ప్రియాంకా



మధ్య పేజీల్లో

జిల్లాలోని నర్సరీలలో చిన్న చిన్న మొక్కల కోసం నెట్‌లు వినియోగించి వాతావరణ పరిస్థితుల నుంచి మొక్కలను కాపాడాలని తెలంగాణ రాష్ట్ర 'హరిత హారం' ప్రత్యేక అధికారి, ఓఎస్‌డీ ప్రియాంకా వర్గీస్ అన్నారు. దేవరకొండ డివిజన్ చందంపేట మండలంలోని నర్సరీలను ఆమె తనిఖీ చేసారు.

మిర్యాలగూడ ఏపీజీవీబీ నుంచి రూ.2.86 కోట్లు కాజేసిన నిందితుల అరెస్టు

- మెప్మా ఖాతాల నుంచి డ్రా చేసిన డబ్బుల్లో పలువురి సహకారం
- అసలు నిందితుడు తాళ్ల సంతోష్ కుమార్
- కోట్లకు ఆశపడి వివిధ బోగస్ కంపెనీల్లో లక్షలు పెట్టుబడిపెట్టిన వైనం
- ఎన్నో త్రిష్టులతో కూడుకున్న



మాయాజాలంలో ఎందోరో భాగస్వామ్యులు

2లో

- సకాలంలో కేసును చేధించిన మిర్యాలగూడ పోలీసులు



సెంటు జాగ పోనివ్వం

మొదటిపేజీ తరువాయి...

ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో స్వాగత పలికారు. తదనంతరం గర్భగుడిలో పూజలు చేసి స్వామి తీర్ధ ప్రసాదాలు, ఆశీస్సులు ఆలయ అర్చకులు అందజేశారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి, తండాకు రోడ్లు వేయిస్తామని, సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చూపిస్తూ.. అభివృద్ధి చేస్తామన్నారు. మన దేశంలోనే ఎక్కడా లేని విదంగా రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్న ప్రభుత్వం దేశం మొత్తం ఆదర్శ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు. నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురు చూసిన దేవస్థాన పాలక వర్గం ఎంపిక కావడం,అందులో స్నేహశీలి, మృదుస్వబావి, నిగర్వి ఎన్నో సుగుణాలు ఉన్న నల్లా వెంకన్న లాంటి వ్యక్తి చెర్మన్ గా ఎన్నిక కావడం సంతోషదాయకమన్నారు. పాలక మండలి రాబోయే బ్రమ్హెత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగ కుండా చూడాలని, ప్రత్యేకంగా దేవస్థానం అబివృద్ధి పై దృష్టి సారించి తెలంగాణలో శ్రీశైలం గా వెలుగోందబోతున్న చెర్వుగట్టుపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్థామన్నారు. గతంలో 2 కోట్లు ఉన్న గుట్ట ఆదాయాన్ని ఇప్పుడు 6 కోట్లు వచ్చే వాదంగా చేసామన్నారు. ప్రతి అమావాస్యకు లక్ష లాది ప్రజలు వస్తున్నందున ప్రభుత్వ భూమి 42 ఎకరాలు ఉందని అట్టి భూమిని ఉపయోగించుకుని అలయానికి వచ్చేభక్తులకు సరిపడే వసతి గృహాలను నిర్మించేలా చేస్తామన్నారు.అటవీ అబివృద్ధి చెర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతు గుట్ట చుట్టు హరితహారం లో బాగంగా చెట్లు పెంచి గుట్టకు వచ్చే భక్తులకు పచ్చని చెట్ల మద్య అహ్లాద కరంగా ఉండేలా చూస్తామన్నారు.నూతనంగా ఎనికైన ఆలయ చెర్మన్ నల్లా వెంకన్న మాట్లాడుతు నేను చెర్మన్ గా ఎన్నిక కావడం నాపూర్వ జన్మ అదృష్టంగా బావిస్తున్నా అని దేవస్థాన అభివృద్ధి కి ఎల్ల వేలల కృషి చేస్తా అని నాపై నమ్మకం ఉంచి నన్ను ఆ పదవికి ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజతలు తెలియజేశారు. ముఖ్యంగా మంత్రి జగదీశ్వర్ రెడ్డి,ఎంఎల్ఏ వేముల వీరేశం, ఎంపిపి మల్లికార్జునరెడ్డి సహకారంతో దేశంలోనే ప్రముఖ దేవస్థానంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేగట్టే మలికార్జున రెడ్డి, జేసి నారాయణరెడ్డి, ఎండోమెంట్ కమీషనర్ సులోచెన ,ఆర్డిఓ వెంకటాచారి, ఎంఆర్ఓ విజయలక్ష్మి, ఎంపిడిఓ గుర్రం సురేష్,ఆలయ కార్య నిర్వహణాదికారి సెక్రం అంజనారెడ్డి, ఎంపిటిసి నల్లా అనిత, చెర్వుగట్టు సర్పంచ్ మల్ల రమణ బాలకృష్ణ,మార్కెట్ కమిటీ వెస్ చెర్మన్ మహ్మద్ రహీం, టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షుడు సట్టుసత్తయ్య, నూతనంగా ఎన్నికయిన పాలకమండలి సబ్యులు రాదారపు విజయలక్ష్మి,యామా దయాకర్, బాలెంల బిక్షం, గడ్డం పశుపతి,నాంపల్లి శ్రీనివాస్,తదితరులు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

సూర్యాపేట, మనం ప్రతినిధి : దేశంలోని రాష్ట్రాలకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్, దళిత అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం సూర్యాపేటలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే నివాస భవనంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయరంగానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేయడంతో మూడురోజులుగా దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో ప్రచురితమౌతున్న ప్రధాన పత్రిల్లో ముఖ్యమంత్రిపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నాయని చెప్పారు. 23లక్షల వ్యవసాయ పంపుచెట్లకు ఎళ్లవేలలా విద్యుత్ ఉంటుందన్నారు. అవసరమైనప్పుడు రైతులు వాడుకునే విధంగా రైతు కళ్లల్లో ఆనందం చూసేందుకే కెసిఆర్ 24విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు అందకారంలో ఉంటుందని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను జీర్ణించుకోలేకపోతుందని విమర్శించారు. ముఖ్యమంత్రిగా కెసిఆర్ లేకపోతే ఆకలి చావుల తెలంగాణ అయ్యేదని ప్రజలు గుర్తించారన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ పార్టీ ఉక్రోశంతో ఊగిపోతుందని వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాజస్థాన్‌లో ఓప్రధాన పత్రిక విద్యుత్‌పై సంపాదకీయం రాయడం హర్షనీయమన్నారు. రాష్ట్ర ప్రజలపై మొసలి కన్నీరు కారుస్తున్న కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్షాలకు అధికారం దాహం తప్ప ప్రజలపై మమకారం లేదన్నారు. నీళ్లు ఉన్నపుడే రైతులు పంటలు పండించుకుంటారని ఏ రైతు కూడా నీటిని వృధా చేయరని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర ప్రగల్భాలు మానుకోవాలని హితవు పలికారు. నల్లగొండ వెళ్లి మాట్లాడలేవు కానీ రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తాననడం ఉట్టికి ఎగరలేనమ్మా, స్వర్గానికి నిచ్చెన వేసిన చందంగా ఉందని హెదేవ చేశారు. తెలంగాణలో ప్రకటించిన మ్యానిపెస్టో కంటే అధికంగా ప్రజాహిత సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదే అన్నారు. గత 60 ఏళ్లల్లో ప్రజలకు ఏమి ఎలగబెట్టారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్‌చేశారు. తెలంగాణ కోసం పోరాడింది... కొట్లాడి, తెలంగాణ తెచ్చింది కెసిఆర్ మాత్రమేనని వివరించారు. సోనియా ఇస్తే కాంగ్రెస్ వారు ఎందుకు చెప్పుకోలేకపోయారని ప్రశ్నించారు. ప్రజలకు వారిపట్ల విశ్వాసం లేకపోవడం వల్లనే టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. భూమిని నమ్మిన రైతు కెసిఆర్ అని ఆయన పాలనలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే నిరంతర విద్యుత్‌ను పరిశ్రామలకు, వాణిజ్య రంగానికి, గృహ అవసరాలకు ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వనిదే అన్నారు.

కాంగ్రెస్‌కు శాశ్వత సమాధి : రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని శాశ్వత సమాధి చేస్తారని హెచ్చరించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను రైతుల అభివృద్దిని ఆదరించి ఆనందించాలని సూచించారు. కానీ అభివృద్ధిని చూసి ఆపోహపడుతూ పగటి కళలు కంటున్న కాంగ్రెస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించి ఆదరించాలన్నారు. రాష్ట్రంలో 11వేల మెగా వాట్ల విద్యుత్ అవసరం ఉండగా తక్షణమే 15వేల మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు వివరించారు. 24విద్యుత్ ఇచ్చేది రైతులకు ఉపయోగపడుతుందని చెప్పారు. బోర్లు ఎండిపోతాయి, నీరు వృథా అవుతుంది అని ప్రకటనలు చేస్తున్న ప్రొఫెసర్లకు కూడా అవగాహన లేకపోతే అది వారి అవివేకానికి నిదర్శమన్నారు. అవసరమైనప్పుడు అవసరమున్నంత వాడుకొని రైతులు సుఖంగా ఉండాలన్నదే కెసిఆర్ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల నాటికి ప్రాజెక్టుల నిర్మాణం, మిషన్‌భగీరథ, మిషన్‌కాకతీయతో పాటు కళ్యాణ లక్ష్మి లాంటి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వేగంగా అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కట్కూరి గన్నారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఆకుల లవకుశ, జెడ్పికో-ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె. బాషా, నాయకులు బడుగుల లింగయ్యయాదవ్, ఉప్పల ఆనంద్, రౌతు నర్సింహ్మారావు, బైరబోయిన శ్రీనివాస్, బండారు రాజా, మోదుగు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ ఏపీజీవీబీ నుంచి రూ. 2.86 కోట్లు కాజేసిన నిందితుల అరెస్టు

మిర్యాలగూడ మనం న్యూస్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో సంచలనం కలిగించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీన వికాస బ్యాంక్‌లో దారిద్ర్య నిర్మూలన పథకం (ఎంఇపిఎంఎ) జమ చేసే డబ్బులు మోసపూరితంగా వివిధ పద్ధతుల్లో 2కోట్ల 86లక్షల 85వేల 661 రూపాయలను బ్యాంకు నుంచి ఖాజేసి (డ్రా) డబ్బు పారిపోయిన సంఘటనలో నిందుతులను పోలీసులు అతి కొద్ది సమయంలోనే పట్టుకొని తమ సత్తాను చాటుకున్నారు. ఎన్నో త్రిష్టులతో కూడుకున్న ఈ మాయాజాలం వెనుక పలువురి చేతులు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన పూర్వాపరాలను మిర్యాలగూడ డిఎస్‌పి స్థానిక టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. గత సంవత్సరం నవంబర్ 13వ తేదీన ఎపిజివిబికు చెందిన ఇంచార్జి బ్యాంక్ మేనేజర్ లావుడ్య నరసింహ్మా మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో తమ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న మిర్యాలగూడ పట్టణం గ్రీన్‌మ్స్‌లో నివాసం ఉంటున్న తాళ్లసంతోష్ కుమార్ దారిద్ర్య నిర్మూలన పథకం క్రింద పని చేసే కందిబండ రేవతి, ఆకారపు జానకి, బత్తిన సోమిదేవిల సహకారంతో నలుగురు కలసి ఒక ప్రథకం ప్రకారం మిర్యాలగూడలోని మహిళ సంఘాల గ్రూపుల ఖాతాల నుంచి మోసపూరితంగా వివిధ పద్ధతుల్లో2.86.85,661రూపాయాలను డ్రా చేసి పారిపోయినట్లు ఫిర్యాదు చేశారని చెప్పారు. బ్యాంక్ ఇంచార్జి మేనేజర్ ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. బ్యాంకులో పెద్ద మొత్తంలో ఘరానా మోసం జరగడంతో జిల్లా ఎస్.పి డి.వి.శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించి కేసును త్వరిత గతిలో చేదించడం కోస ఒక ప్రత్యేక బృందంనాన్ని నియమించారిని తెలిపారు. బృందంలో తనతో పాటు మిర్యాలగూడ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సాయీశ్వర్ గెడ్, హాలియా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్, ఎస్.ఐ శేఖర్, డి.వెంకట్, వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్ మట్టయ్య, పోలీసు కానిస్టేబుల్ మట్టయ్య, నాగరాజులు బృందంలో సభ్యులగా ఉన్నారని తెలిపారు. బృందం సభ్యులు నేరానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి అనంతరం నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. తమ పరిశోధన, గాలింపు చర్యల్లో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో తమకు అందిన పక్కా సమాచారం మేరకు నిందితురాలు కందిబండ రేవతి నివాసంలో నిందితులు ఉన్నట్లు తెలియడంతో దాడి చేశామని దాడిలో తాళ్ల సంతోష్‌కుమార్, కందిబండ రేవతి, బత్తిన సోమిదేవి అకారపు జానకిలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని చెప్పారు. వారితో పాటు ఎపిజివిబి నుంచి సంతోష్ కుమార్ మోసపూరితంగా డబ్బులు ఖాజేసిన పత్రాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

నిందితుల నుంచి కేసుకు సంబంధించి వివిధ రకాలైన త్రిష్టు బయట పడ్డాయని తెలిపారు. తాళ్ల సంతోష్‌కుమార్‌ను విచారించగా పలు ఆసక్తికరమైన విషయాలు బయటపెట్టాడని తెలిపారు. 2016 జులై నెలలో ఖమ్మంలోని తన భావ వరప్రసాద్ ఇంటి దగ్గర అతని పాత స్నేహితుడు అయిన అనంతరాములుతో పరిచయం ఏర్పడిందని, అటు తరువాత అనంతరాములు ఖమ్మంకు చెందిన మరో వ్యక్తి ఖాజు మొయినొద్దీన్‌ను తను పరిచేయం చేశారని తెలిపాడన్నారు. పాత నోట్లు చెలామణి చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పారని, అతను 11లక్షలు ఇచ్చాడని, తరువాత ఖాజా మొయినొద్దీన్ ఇదే తరహాలో వ్యాపారం చేసే మరో వ్యక్తి గోపికృష్ణ తనకు పరిచయం చేశాడని గోపీకృష్ణ 10లక్షలు ఇచ్చాడని తెలిపాడని వెల్లడించారు. తరువాత ఈ మొత్తం డబ్బును విజయవాడ నివాసురాలైన దుర్గ చెప్పి చెన్నైకి చెందిన కంపెనీలో పెట్టుబడి పెట్టినట్లు తెలిపారన్నారు. 2016 నవంబర్ 8వ తేదీన డీమోనీటెజైషన్ డిక్లేర్ కావడంతో డబ్బుల గురించి దుర్గను ప్రశ్నించగా మీరు అందోళన చెంద వద్దు డిశంబర్ 31వరకు సమయం ఉన్నందున లాభాదాయమైన డబ్బులతో రెండు మూడు రోజుల్లో వస్తాని సంతోష్‌కు చెప్పినట్లు చెప్పారు. డిశంబర్ గడిచిపోయినా డబ్బులు రాకపోవడంతో తిరిగి దుర్గను కలసి అసలు డబ్బులు ఇవ్వమని అడుగగా, మద్యలో వ్యక్తి మోసం చేశాడని, ఇదొక్కట్టే వ్యాపారం కాదని యాంటిక్యూ ఫీస్ గురించి వివరించి ఇందులో 20లక్షలు తక్కువ పడ్డాయని అవి నీవు ఇస్తే పెడితే యాంటిక్యూనుంచి కోట్లు సంపాదించవచ్చని నమ్మబలకడంతో సంతోస్ దుర్గ మాటలు నమ్మి 51లక్షల 31వేల రూపాయలు ఇచ్చినట్లు చెప్పారని డిఎస్‌పి వివరించారు. ఈ విధంగా వెజాగ్‌లో నివాసం ఉండే వాసు, చిరంజీవిని సంతోష్‌కు పరిచయం చేసింది. వారు కూడి రెస్ పుల్లింగ్‌లో కోట్లు సంపాధించవచ్చని నమ్మబలకండంతో వాసుకు 57లక్షలు, చిరంజీవికి 71లక్షల 65వేల రూపాయలు ఇచ్చినట్లు తమ దర్యాప్తులో వెల్లడైందన్నారు. సంతోష్‌కు గ్రూపుల నుంచి డబ్బులు డ్రా చేసేందుకు సహకరించిన రేవతికి 40లక్షలు, జానకికి 28లక్షలు, సోమిదేవికి 3లక్షల 30వేలు ఇచ్చినట్లు తెలిపాడన్నారు. డబ్బులు డ్రా చేసేందుకు సహకరించిన మరో మహిళకు 3లక్ష 70వేలు ఇచ్చినట్లు తెలిపారు. దర్యాప్తు అవన్ని బట్టబయలు చేస్తామని చెప్పారు. సంతో వద్ద 5లక్షలు యాదగిరిగుట్ట బ్యాంకు దార్వా, జానకి వద్ద 10లక్షల విలువ జేసే ప్లాట్, తనఖా పెట్టిన దస్త్రాలు, రేవతి నుంచి 10లక్షల విలువ చేస్తే దస్త్రాలు, మరో 50వేలు నిందితుడు సంతోష్ ఎకౌంట్‌నుంచి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇందులో ఇంకా తేలాస్సిన విషయాలు నిగూడంగా చాలా ఉన్నాయి.మరికొంద మంది సాక్షులను విచారించాల్సి ఉందని, ఈ విషయాలన్ని బయటకి పొక్కకుండా ఉండేందుకు ఒకరిద్దరకి ముట్టజెప్పినట్లు సమాచారం ఉందని, అవన్ని త్వరలోనే బట్టబయలు చేస్తామని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మిర్యాలగూడ టూటౌన్, హాలియా సి.ఐలు, సాయిఈశ్వర్ గౌడ్, ధనుంజయ్, ఎస్.ఐలు శేఖర్, డి.వెంకటరెడ్డి, కానిస్టేబుల్స్ మట్టయ్య, మట్టయ్య, నాగరాజు పాల్గొన్నారు.

అభినందించిన ఎస్.పి.శ్రీనివాసరావు:

కోట్ల రూపాయల కుంభకోనాన్ని చేదించిన మిర్యాలగూడ డిఎస్‌పి బృందాన్ని నల్లగొండ జిల్లా ఎస్.పి శ్రీనివాసరావు అభినందించారు. అంతే కాకుండా ఇతర నిందితులను, కేసు సంబంధం ఉన్న మిగతా వారిని కూడా త్వరలో పట్టుకోవాలని డిఎస్‌పి శ్రీనివాస్‌కు సూచించారు.

టీమాస్ ఆధ్వర్యంలో దశలవారిగా పోరాటాలు



సమావేశంలో మాట్లాడుతున్న ముల్కలపల్లి రాములు

కోదాడరూరల్ జనవరి 03 మనంన్యూస్ ః టిమాస్ ఆధ్వర్యంలో ఈ నెల 3 నుండి 25 వరకు జరిగే ప్రజా సమస్యలపై దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తున్నప్పుట్లు ఈ పోరాటంలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొవాలని టిమాస్ జిల్లా స్టీరింగ్ కమిటి సభ్యులు ముల్కలపల్లి రాములు పిలుపునిచ్చారు. స్థానిక పబ్లిక్‌క్లబ్ బుధవారం నాడు టిమాస్ పట్టణ కమిటి సమావేశం ఏర్పాటుచేయటం జరిగింది.దీనికి ముఖ్యఅతిధిగా ముల్కలపల్లి రాములు హాజరై అనంతరం మాట్లాడుతూ గడిచిన మూడు,నాలుగు సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సామాజిక న్యాయం సాధించటంలో పూర్తిగా విఫలమైందని,దళితులకు,గిరిజనులకు,బలహీన వర్గాలకు మైనార్టిలకు 93 శాతం ఉన్నారని ఈ ప్రజానీకానికి త్రీవ అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను కుంగలతో తొక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ నెల 25 జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి ఆశయాల సాధన కోసం ప్రజలందరూ మేలు కోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఆనాటి సామాజిక కట్టు,బొట్లు,బ్రాహ్మణ వా ద సంప్రదాయాలను,ఆదిపత్య వర్గాలను దినరించి,పారదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఆమె పనిచేసిందన్నారు.కేవలం నాలుగు సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్య ఏర్పాటుచేసిందన్నారు.ఈ కార్యక్రమంలో టిమాస్ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పందిరి నాగిరెడ్డి,గంధం బంగారు,బచ్చలకూరి జార్జి,ఉప్పతల శ్రీను,గిరిజన సంఘాలు సైదా నాయక్,పిసి సంఘం నాయకులు సంగిశెట్టి గోపాల్,కర్ల సుందర్‌బాబు,ఉపేందర్,చంద్రయ్య,సీఐటియు జిల్లా అధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు,కుక్కడపు ప్రసాద్,మిట్టగణుపుల ముత్యాలు,వి పద్మావతి,ఆర్‌లక్ష్మయ్య,పిబాగ్యమ్మ,సతీష్,ప్రభాత్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పరగణించాలి



సావిత్రిబాయి పూలే ఫోటోతో సంఘు సభ్యులు

కోదాడ,జనవరి 03 మనంన్యూస్ ః భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పరగణించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆర్ శివరావ ంక్రిష్ణ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్థానిక లక్ష్యడిస్టెన్స్ అకాడమిలో బుధవారం ఎఐఎస్ఎఫ్ కోదాడ ప్రాంతీయ కమిటిఆధ్వర్యంలో సదస్సు నిర్వాహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ కుల వ్యవస్థను,ఇతర స్వామి వ్యవస్థల వ్యతిరేకంగా మహిళా హక్కులను సామాజికి భాద్యతగావావించి అట్టడుగు వర్గాల కోసం పోరాడిందన్నారు. 1848 జనవరి 01న మొట్టమొదటి మహిళా పాఠశాలను స్థాపించి అక్షర యుద్దాని ప్రారంభించి,తన భర్త జ్యోతిరావు పూలేతో 1873లో సత్యసోదక్ సమాజాన్ని ప్రారంభించి బాల్యవివాహానికి,మూడనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిందని,మహిళలు పురుషులతో సమానంగా ఎదగటమే కాకుండా చదువుకోవాలని,తన జీవితకాలంలో 52 పాఠశాలలను ప్రారంభించి అక్షరాతి చేసిందన్నారు.కాని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఈమె చేసిన సేవలను పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు.చదువుల తల్లి సరస్వతి కాదని ,సావిత్రిబాయిపూలే అని తెలిపారు.ఆమె స్పూర్తితో నేటికి అన్ని రంగాలలో ముందుండాలని,ర్యాగింగ్,ఈవిటీజింగ్‌లకు వ్యతిరేకంగా పోరాడలని పిలుపునిచ్చారు.అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారుఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగు అంజి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు,ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రదానకార్యదర్శి చేపూరి కొండలు,గర్ల్స్ కన్వీనర్ స్వాతి,లలిత,డివిజన్ అధ్యక్షులు తమ్మరబోయిన నరేష్,రమేష్,రాంబాబు,నవీన్,సతీష్,శ్రావణి,విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి మహిళా మండలి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

కోదాడ,జనవరి 03 మనం న్యూస్ ఃస్థానిక ప్రగతి మహిళా మండలి ఆవరణం యందు అధ్యక్షురాలు నూనె సులోచన ఆధ్వర్యంలో సంక్రా తి పర్వదిన సందర్భంగా బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది.ఈ పోటీలకు మహిళ లందరూ అధిక సంఖ్యలో పాల్గొనా న్నరు.ముగ్గుల పోటీలను నూనెస ులోచన ప్రారంభించారు.అనంతరం ఆమె మాటాడుతూ మహిళలందరూ దనుర్మాసం నెల రోజులు మరియు సంక్రాంతి సందర్భంగా బోగి,సంక్రాంతి,కనుమ పండుగను రాష్ట్ర మహిళలందరూ జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని అన్నారు.అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షురాలు భాగ్యలక్ష్మీ ,విజయ,శ్రీ కల్పన ,కౌసల్య,శాంత,నాగమణి త దితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల విషయంలో రాజీ లేదు

మునగాల,జనవరి 03 మనంన్యూస్ ః మునగాలలో నూతనంగా సీఐగా బాధ్యతలు చేపట్టిన శివశంకర్‌గౌడ్ మనం న్యూస్‌తో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో శాంతి భద్రతల విషయంలో రాజపడబోవుమని,అదేవిధంగా ట్రాపిక్ విషయంలో కఠిన చర్యలు తీసుకోబడతామని,డ్రంక్,అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని,హైవేపై పెట్రోలింగ్ నిర్వహిస్తామని,సమసాత్మక గ్రామాలలో అలజడి సృష్టించే రౌడి షీటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటామని అన్నారు.ప్రజలకు ప్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు పరుస్తామని అందరికి న్యాయం జరిగేలా నిష్పక్షపాతంగా ఉంటామని అన్నారు.

పదవి బాధ్యతలు చేపట్టిన సిఐ



మునగాల,జనవరి 03 మనంన్యూస్ ః నూతనంగా ఏర్పడిన మునగాల సర్కిల్‌కు మొట్టమొదటి ఏర్పడిన మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా శివశంకర్‌గౌడ్ బుధవారం నాడు పదవి,బాద్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతనంగా సీఐగా వచ్చి నంటువంటి శివశంకర్‌గౌడ్‌కు మునగాల సర్కిల్ వ్యాపంగా నాయకులు,అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు .శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు,కందిబండ సత్యనారాయణ,కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు నల్లపాటి శ్రీనివాస్,జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు,సీపియం నాయకులు బుర్రి శ్రీరాములు,యం వెంకటేశ్వరరావు ,స్టాలిన్‌రెడ్డి,పత్రికా విలేకర్లు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు,యంపిటిసిలు అదేవిధంగా మునగాల సర్పంచ్ బీమపంగి అత్తమ్మ ,శంకర్ ,ఉపసర్పంచ్ ముత్త శ్రీను,యంపిటిసి జైపాల్‌రెడ్డి,నల్లపాటి నాగేశ్వరరావు,యల్ నాగబాబు,యల్ శ్రీను తదితరులు అభినందనలు తెలియజేశారు.

స్వేరోస్ మండల కమిటి ఎన్నిక



సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

అనంతగిరి,జనవరి 03 మనంన్యూస్ ః మండల కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించుకోవటం జరిగింది.అందులో బాగంగా ఈ స్వేరోస్ సూర్యాపేటజిల్లా వైస్ ప్రెసిడెంట్ గుణపూడి తిరుపతి రావు ఆధ్వర్యంలో మండల కమిటిని ఎన్నుకోవటం జరిగింది. మండల అధ్యక్షులు గుణపూడి క్రిష్ణ ఉపాధ్యక్షుడు కంభంపాటి రాజేష్, కార్యదర్శి ఆకారప వెంకటేశ్వర్లు,జాయింట్ సహాయకార్యదర్శి మేళ్లచెర్వు సైదులు,కోశాధికారి గుణపూడి జ్యోతి,కార్యవర్గ సభ్యులుకలకొండ భరత్,క్రిష్ణ,మహేష్,నరేష్,రామారావు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి



సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

నడిగూడెం,జనవరి 03 మనంన్యూస్ : మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించుకోవటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా యంపిడిఓ శాంతకుమారి,యంఇఓ సలీమ్‌షరీప్ పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీగా ఆనాడు బ్రాహ్మనిజం,మతోన్మోదులకు వ్యతిరేకంగా విద్య కోసం పాఠశాలలు ఏర్పాటుచేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయరామారావు,రాము, నాగేశ్వరరావు,మల్లేశ్వరి,నిర్మల,వీరబాబుమురళి,సాయి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఏజెన్సీపై తనిఖీలు



తనిఖీ నిర్వహిస్తున్న ఆర్‌డిఓ బిక్షానాయక్

కోదాడ,జనవరి 03 మనంన్యూస్ : స్థానిక శ్రీశ్రీ గ్యాస్ ఆఫీస్‌ను బుధవారం ఆర్‌డిఓ బిక్షు నాయక్ మరియు తహశీల్ధార్ వందనపు శ్రీదేవిలు తనిఖీ నిర్వహించారు.అనంతరం ఆర్‌డిఓ మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీసి వారు కంజుమర్ వద్ద నుండి గ్యాస్ కనెక్షన్ గ్యాస్ ధరలు అధికంగా వసూలు చేస్తున్నట్లు సమాచారము అందటంతో తనిఖీలు నిర్వహించామని అంతేకాకుండా గ్యాస్ ధర ప్రస్తుతం పట్టణ పరిధిలో 5 కిలో మీటర్ల లోపు 809కి గాను5 కిలోమీటర్లు దాటితే సర్వీస్ చార్జితో కలిపి 824 రూపాయిలకు గాను కంజుమర్ చెల్లించాలని అంతకు మించి అదనంగా వసూలు చేసినచో డెలవరిబాయ్ ఫోటో మరియు అధిక ధరల రిసిప్ట్‌ను వ్రాతపూర్వకంగా వారి వద్ద నుండి తీసుకొని రెవిన్యూ అధికారికి సమాచారం అందించగలరని ఇట్టి విషయాన్ని గ్యాస్ కంజుమర్స్ గమనించగలరని ఎలాంటి తప్పిదాలు మా దృష్టికి వచ్చినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకొని ఆఫీస్‌లను సీజ్ చేస్తామని కోదాడ గ్యాస్ ఏజెన్సీ వారికి ఆయన తెలిపారు.

మందక్రిష్ణ మాదిగ అరెస్టుకు నిరసన



ధర్నా నిర్వహిస్తున్న యంఆర్‌పియస్

అనంతగిరి,జనవరి 03 మనంన్యూస్ : మండల కేంద్రంలోని తహశీల్ధార్ కార్యాలయం నందు యంఆర్‌పియస్ ఆధ్వర్యంలో మం దక్రిష్ణ మాదిగ అక్రమ అరెస్టుల నిరసనగా తహశీల్ధార్ కార్యాల యం నందు ధర్నా నిర్వహించారు .దీనిలో భాగంగా యంఆర్‌పి యస్ మండల అధ్యక్షులు బొడ్డు కుటుంబరావు మాట్లాడుతూ మందక్రిష్ణ మాదిగ అక్రమరెస్టులు ఖడిస్తూ ,కేసీఆర్ యంఆర్‌పియస్ ఉద్యమాన్ని ఉక్కు పాదంతో అణిచివే యాలని చేస్తే రాబోయే కాలం లో కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పుతామని,ఈ నెల 5వ తారీఖు న అఖిల పక్షానిడిల్లి తీసుకపోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో మీసాల వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సైదమ్మ,ఉపేందర్ ,సతీష్ ,శివరాజు,బాబు ,శ్రీను,రత్తమ్మ, కోటేష్ తదితర యంఆర్‌పియస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యావన శాఖ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం



కోదాడరూరల్,జనవరి 03 మనంన్యూస్ : కోదాడ నియోజకవర్గంలో ఉద్యానవన శాఖా కార్యాల యం ప్రారంభానికి ముఖ్య అతిధిగా స్థానికవ్యవ సాయ మార్కెట్ కమిటి చైర్మన్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్ని బుధవారం ఉద్యావన శాఖా కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అనే క అభివృద్ధి కార్యక్రమంలో ఇది ఉద్యావన శాఖ ఒక భాగం అని ఆయన తెలియజేశారు.మరో అతిధి బి రవినాయక్ మాట్లాడుతూ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి చొరవతోఈ కార్యాలయాన్ని ఏర్పాటుచేయటం జరిగిందని వారికి ఉద్యా వన శాఖకు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యావన శాఖ నియోజకవర్గ మరియు మండల అధికారులు,రైతులు ఉద్యావనశాఖా కార్యాలయంలో



శశిధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో డ్రిప్‌ను పరిశీలిస్తున్న ఉద్యావన శాఖాధికారి

ఏర్పాటుచేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్య క్రమతంలో ఉద్యావనని యోజకవర్గ మరియు మండల అధికారులు ,రైతులు ,బాబురావు,నాగేశ్వరరావు,గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికిఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరికలు



పార్టీ కండువా కంపి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శశిధర్‌రెడ్డి

కోదాడ,జనవరి 03 మనంన్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ప్రవేశపెడతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు మునగాల మండల మాధవరం గ్రామ పంచాయితీకి చెందిన దాదాపు 20 ముస్లీం కుటుంబాలు ఆ గ్రామశాఖ అధ్యక్షులు నంద్యాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శశిధర్‌రెడ్డి సమక్షంలో బుధవారం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతను ఏ పార్టీలో చేయని విధిగా ముస్లీముల సంక్షేమానికై టిఆర్ఎస్ పార్టీ పెద్ద పీట వేసిందని షాదీముబారక్ పథకాలకు ఆకర్షితులైతున్నాయి అన్నారు. టిఆర్ఎస్‌పార్టీలో బలోపేతంగా కృషిచేస్తామన్నారు.అనంతరం శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో పాలకులు మోసపూరిత వాగ్ధానాలు చేసి, ఓట్లు వేసుకొని నిర్మించుకొని తర్వాత వారిని సంక్షేమానికి పూర్తిగా విస్మరించిందనామాని.అనిముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో అన్ని రంగాల ప్రజలు అభివృద్ధికి ద్యేయంగా పనిచేస్తుందన్నారు.ఇంకా ఎవరైనా ఉంటే టిఆర్ఎస్‌లో చేరి అందరూ బాగస్వాములు కావలన్నారు.ఈ కార్యక్రమంలోచిలుకూరు ఎంపిపి నాగేంద్రబాబు,మునగాల మండల పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి, లింగారెడ్డి,రాయపూడి వెంకటనారాయణ,తుఫాకుల భాస్కర్,కవిత ,ఉస్సేన్,రజాక్,ఫకీర్,మహ్మద్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్త

కోదాడ,జనవరి 03 మనంన్యూస్ : ఆనాటి సామాజపు కట్టుబాటలను బ్రాహ్మణ వాద సంప్రదాయాలను,ఆదిపత్యవర్గాలను దిక్కరించిభారతదేశంలోని మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని టిఎస్ యంబిసి,సంక్షేమ సంఘం నల్గొండ,సూర్యాపేట జిల్లాల అధ్యక్షులు కొండూరు సత్యనారాయణ, వంటిపులి నాగరాజు,కోదాడ మున్సిపల్ చైర్మన్ వంటిపులి అనిత,నాగరాజు కొనియాడారు.బుధవారం పట్టణంలోని టిఎస్ యంబిసి సంక్షేమ సంఘం సూర్యాపేటజిల్లా కమిటి తరుపున సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధిలు పాల్గొన్ని వారు మాట్లాడుతూ కులవ్యవస్ధకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా సూద్ర రుల,మహిళల,సకల హక్కుల కోసం పోరాటం చేస్తూ,ఎన్ని అవమానాలు,అడ్డంకులు ఎదురైన అధికమించి,మడమ తప్పని దిశాలి సావిత్రిబాయి పూలే అన్నారు. బాల్య వివాహాలకు,మూడ నమ్మకాలకు,సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతు పునర్వివాహాల కొరకు అసంమాన బ్రాహ్మనిజ వ్యవస్ధకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపిందన్నారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి రాధాక్రిష్ణ,తిరుమలగిరి విజయ,తాడేపల్లి గోవిందరా వు,మోత్కూరి వీరభద్రచా రివెంకన్న ,సత్యనారాయణాచారి, లింగయ్య, నాగే శ్వరరావు,పెద్ద వేలాద్రి,కౌన్సిలర్,చిన్న వేలాద్రి,ఎస్‌కె జాన్ సైదా,నూరు భాషా తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పతనం ఖాయం : యంఆర్‌పియస్



నడిగూడెం,జనవరి 03 మనంన్యూస్ : దళితులపై దాడులు అక్రమ అరెస్టులు బనాయిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం రాబోయే ఎన్నికలలో దళితులచేత పతనం ఖాయమని మండల యంఆర్‌పియస్ అధ్యక్షులు దున్నారాజు అన్నాంరు.బుధవారం మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయం ఎదురుగా యంఆర్‌పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా ఒక్కరోజు దీక్షలో పాల్గొన్ని నిర్వహించి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకవెళ్లకుండా కాలయాపన చేస్తూ,శాంతియుతంగా ధర్నాలు చేస్తున్న యంఆర్‌పియస్ నాయకులపై కక్ష్య సాదిస్తూ అక్రమ అరెస్టులు చేస్తూ,దళితులను కించపరుస్తున్నారని దళితులంతా ఏకమై రాబోయే రోజులో కేసీఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టటం ఖాయమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.దళితులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో ఎలాంటి త్యాగానికైన సిద్దం అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యంఆర్‌పియస్ నాయకులు కంభంపాటి శ్రీను,వీహెచ్‌పియస్ నాయకులు గురవయ్య,రేణుబాబు,భార్గవి,భవాన్ని,కుమారి,సందీప్ విజయ్ ,మధు,వినోద్,సతీష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కోదాడ,జనవరి 03 మనంన్యూస్ : స్థానిక వ్యవసాయమార్కెట్ ఆఫీస్ నందు లేజెండ్ యూత్ ఆధ్వర్యంలో క్యాలేండర్‌ను బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మార్కెట్ కమిటి చైర్మన్ కోదాడ టిఆర్ఎస్ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పాల్గొన్ని క్యాలేండర్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లేజెండ్ యూత్ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలలో ముందుండాలని యూత్ సభ్యులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.14వ వార్డు కౌన్సిలర్ ఎస్‌కె నయీం మాట్లాడుతూ యువత చెడ్డు అలవాట్లకు దూరంగా ఉండి,సమాజ సేవలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దొంగరి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు ఎస్‌కె అలీం,ఎస్‌కె జాని,ఎస్‌కె దస్తగిరి,సద్దాం ,హిమ్రాన్ ,బూడా, బడేమియాఖాజా,మజీద్,నూరొద్దిన్,గంధం పాండు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

చిన్నచింతకుంట జనవరి 3,మనం న్యూస్ః భారతదేశ తొలి మహిళా సంస్కరిని సమాజంలో కులతత్వం, పురుషాదిక్యత దోరణలు కలిగిన సమాజంలో సావిత్రిబాయిపూలే మొట్టమొదటి మహిళా ఉపాద్యాయురాలు అయ్యి, పీడిత ప్రజలు, స్త్రీల విద్యాఅభివృద్దికై కృషి చేసిన తొలితరం మహిళ, ఉద్యమకారిణి అహర్నిషలు స్త్రీల కోసం ఆమె శ్రమించిన నాయకి గొప్ప రచయిత్రి, దళితులకు పాఠశాలలు నడిపిన వ్యక్తి , స్త్రీ, పురుషులు ఇద్దరూ సమానంగా కులమతాలకు అతీతంగా విద్యను అభ్యసించాలని అది దేశ ప్రజల హక్కు అని చెప్పిన నాయకురాలు అయిన మూడవి శ్వాసాలు , ఆచరించినంత కాలం ప్రజల జీవితాల్లో మార్పురాదని తెలియజెప్పిన ఆమె సావిత్రిబాయి పూలే 1931జనవరి 3న మహారాష్ట్రలో జన్మించింది. ప్రజలు అందరూ ఆమెను కాంతిబాయిగా పిలి చేవారు. ఆమె జయంతి సందర్భంగా చిన్నచింతకుంట మండలంలోని వివిధ గ్రామాలలో వేడుకలను జరుపు కున్నారు. ఆమెచిత్రపటానికి పూలమా లలు ఆమె స్మతులను స్మరించుకు న్నారు.మండలంలోని కస్తూర్బా పాఠశాల లో విద్యార్థినీలతో మండల ఎంపిపి కాంతి ఆంజనేయులు పాల్గొని ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.



పూలే వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ, పాఠశాల విద్యార్థులు



సావిత్రిభాయిపూలేకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఇటిక్యాలలో


ఇటిక్యాల జనవరి 3 మనం న్యూస్: భారతదేశ మొట్టమొదటి ఉపాద్యాయురాలు చదువులతల్లి సావిత్రీభాయి పూలే 187వ జయంతిపురస్కరించుకోని మండల పరిది లోని ఉదండాపురం, చాగాపురం, ఇటిక్యాల, మునగాల,తదితర గ్రామాలలోని పాఠశాలలో ఆమె చిత్రపటానిరి పూలమాలలు వేసి ఉపాద్యాయులు ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఉపాద్యాయులు మాట్లాడుతూ దేశంలో మహిళలకు చదువుఉండాలిఅని పోరాటంచేసిన ఘనత ఆమెదే అన్నారు. చదువుల తల్లి సావిత్రిభాయి పూలేనిఆదర్శంగా తీసుకోని విద్యార్థినిలు ఉన్నతస్దానంలో రాణించాని సూచిం చారు. ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకోని ముందుకుపోవాలి అని వివరించారు. ఈకార్య క్రమంలో కరుణాకర్, తిమ్మప్ప, రాంబాబు, సతీష్, కావలిమన్నెం,సర్పంచునడిపేన్న,రాజుకుమార్,మోహన్, రాజేష్,జీవరత్నం,ప్రకాశం,బీసన్న,బాబు,వేంకటేశ్వర్ రెడ్డి,దయాకర్,వేంకోజి,బలరామ్,సీకిందర్,జయప్రకాశ్,తదితరులు,పాల్గోన్నారు.

ఆర్డీఎస్ అధికారులను కలిసిన ఎమ్మెల్యే



అయిజ, జనవరి 03, మనం. న్యూస్ : ఈ ఏడాది సాగు చేసిన పంటలు పూర్తి స్ధాయిలో చేతికి అందని కారణంగా మిగిలిన పంటలకు నీరు అందించాలని ఆర్డీఎస్ చీఫ్ ఇంజనీర్ ఖగేందర్‌ను ఎమ్మెల్యే ఎస్.ఎ. సంపత్ కుమార్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఆర్డీఎస్ నీళ్ల వదలాలని కోరారు. గిట్టుబాటు ధరలు లేక, మిగిలిన పంటలకు నీళ్ల లేక రైతులు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారని, పంటలకు నీళ్ల అందిస్తే తప్పా.. పంటలు చేతికొచ్చే పరిస్థితి లేదని, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్డీఎస్ కాల్వకు ఐదు రోజుల పాటు ప్రతి రోజూ వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. రెండు మూడు రోజుల్లో ఆర్డీఎస్‌కు నీళ్ల వదులుతామని ఆర్డీఎస్ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రైతులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

దుండగులను అరెస్టు చేయాలి



నిరసన సభలో మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

లింగాల, జనవరి03, మనతంన్యూస్ః ఆంగ్లేయుల పాలనలో చోటుచేసుకున్న భీమా కొరేగామ్ పోరాటానికి 200 సంవత్సరాలు పూర్తైన సంధర్భంగా బుధవారం విజయోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దళితులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించకూడదని కొన్ని సంస్థలు ప్రతిష్టామ్ సంస్థలు అక్కడ జరిపిన విజయోత్సవ సభలో విధ్వాసం సష్టించి ఒక దళిత యువకుని ప్రాణాలు కూడా తీయడం జరిగిందన్నారు. దీనికి నిరసనగా లింగాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. దళితులపై దాడి చేసిన సంస్థలపై విచారణ చేపట్టి దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ సలహదారులు బాలజీ, అశోక్, కుర్మయ్య,బాల్‌రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో రాణించాలి

ఇటిక్యాల జనవరి 3 మనంన్యూస్: మండల పరిదిలోని ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్దిలు బాగా చదువుకోని మార్చిలో జరిగేపదవ తరగతి పరీక్షలో బాగారాసి ప్రథమ శ్రేణిలో రాణించాలని. జోగులాంబ గద్వాలజిల్లా డి.ఇ.ఓ.వేణుగోపాల్ అన్నారు. బుదవారం మండల పరిదిలోని ఉదండాపురం ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులను పర్యవేక్షించారు. పదవ తరగతివిద్యార్దులతో మాట్లాడి బాగా చదువుకోని పరీక్షలో మండల స్దాయిలో రాణించాలని విద్యార్దులకు వివరించారు. ఈసందర్భ ంగా గ్రామానికి చేందిన యువకులు రాజుకుమార్ రాజే ష్‌లు డి.ఇ,ఓ. దృష్టికి పాఠశాల సమస్యలను వివరించారు. పాఠశా లకు కంపౌండ్ వాల్ నిర్మాణం అదనపు తరగతి గదులు, పిఇటిని నియమించాలని కోరారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు.

గిరిజనులకు ఎంపీడీవో కార్యాలయంలో నేడు ఇంటర్వ్యూలు

అడ్డాకల్ జనవరి 3,మనం న్యూస్ః ఎస్టీ కార్పోరేషన్ కింద ఎస్‌బీఐ అడ్డాకల్ మండల పరిదిలోని తిమ్మాయిపల్లి, కాటవరం, కాటవరం తాండా, తిమ్మాయిపల్లి తాండా గ్రామాలకు ఎస్టీ కార్పోరేషన్ కింద నేడు దరఖాస్తు చేసుకున్న గిరిజనులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఎంపిడివో నర్సింగారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు దారులు ఇంటర్వ్యూకు వచ్చే సమయంలో దృవపత్రాన్ని తీసుకొని హాజరు కావాలని ఆయన కోరారు. ఈ ఇంటర్వ్యూలు ఉదయం 11గంటల నుండి నిర్వహిస్తామని ఎంపిడివో నర్సింగరావు తెలిపారు. ఇంటర్వ్యూలు జరిగే ప్రదేశం మండల పరిషత్ కార్యాలయంలో సకాలంలో రావాలని ఆయన కోరారు.

స్వఛ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదాం

మదనాపురం,జనవరి3,మనంన్యూస్ ఃగ్రామంలో పరిసరాల శుభ్రత పాటించి స్వఛ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుదామని అజ్జకోలు సర్పంచు విజయేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంకుడుగుంతలు, మురికికాల్వల నిర్మాణాల కోసం గ్రామస్తులతో చర్చించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల బిల్లులు లబ్దిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● ఎస్సై విష్ణు


లింగాల,జనవరి03, మనంన్యూస్ః క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని ఎస్సై విష్ణు అన్నారు.బుధవారం గురుకుల పాఠశాల స్టేడియంలో క్రికేట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. జిల్లా స్థాయిలోని డానియల్ అనే అకాడమీ ఆధ్వర్యంలో ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా నలుమూలల నుండి అసక్తి గల క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 18 మందిని బ్యాట్‌మెంట్స్, బౌలర్స్‌ను ఎంపిక చేశారు. ఈనెల 20న అచ్చంపేట, డివిజన్ స్థాయిలో టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డానియెల్ అకాడమీ నిర్వాహకులు శ్రీకాంత్, మహేష్,పిఈటిలు పాండు, శ్యాంసుందర్, సామాజిక కార్యకర్తబాలజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎస్సై విష్ణు

వరాహం దాడిలో విద్యార్థినికి గాయాలు

చిన్నచింతకుంట జనవరి 3,మనం న్యూస్ః చిన్నచి ంతకుంటలో పందులు స్వైర్య విహారం చేస్తున్నాయని అనేందుకు ఇదే నిదర్శనం. మండల కేంద్రానికి చెందిన ఓ ప్రైవేట్ పాఠశాల విద్యార్థినిపై మద్యాహ్నం సమయంలో పంది దాడి చేసిన ఘటన వెనకభాగాన గాయపర్చిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బుధవారం మద్యాహ్నం సమయంలో తుమనశ్రీ యూ కేజీ, అనే విద్యార్థిని గాయాలై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ఏమని ఆరా తీయగా పంది దాడి చేయడం వల్ల గాయం అయ్యిందని , తమది ఏదులాపురం గ్రామమని విద్యార్తిని తెలిపింది. ఆసుపత్రి వైద్య సిబ్బంది పాపకు చికిత్స నిర్వహించి వివరాలు తెలుసు కున్నారు. చాలా రోజులుగా గ్రామంలో పందుల సమస్య విఫరీ తంగా మారింది. బయటి ప్రాంతాల వ్యక్తులు కూడా ఇక్కడ పందు లు వదులుతున్నారని గ్రామసుతలు ఆరోపిస్తున్నారు. ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో గ్రామంలో విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. తక్షణమే చర్యలు తీసుకోకపోతే సమస్య మరింత పెరుగుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.






పందుల దాడిలో గాయపడిన విద్యార్థిని

పీఆర్‌టీయు క్యాలెండర్,డైరీని ఆవిష్కరణ

నాగర్‌కర్నూల్‌రూరల్, జనవరి03, మనం న్యూస్ః జిల్లా విద్యాధికారి కార్యాలయంలో పిఆర్‌టియు క్యాలెండర్ డైరీని ఆవిష్కరించిన జిల్లా విద్యాదికారి జనార్దన్‌రావు ఈ సంధర్భంగా ఆయన మాటాడుతూ నూతన జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచాల్సిన అవసరం ఉందనీ, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తమవిధులు సక్ర మంగా నిర్వహించి నాణ్యమైన విద్యను అందించి మంచి గుర్తింపు తీసుకరావాలని ఉపాధ్యాయులకు సూచించారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ జనార్దన్‌రావు

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగిడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

మహిళల విద్యా ప్రదాత సావిత్రిబాయ్‌పూలే



సావిత్రిబాయ్‌పూలేకు నివాళులర్పిస్తున్న మహిళలు



జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

ఆత్మకూర్, జనవరి 3, మనం న్యూస్ : సమాజ కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయలను, అధిపత్య వర్గాలను దిక్కరించి మహిళలకు విద్యాను అందించి విద్యా ప్రదాతగా చరిత్రలో నిలిచిపోయిన మహనీయురాలు సావిత్రిబాయ్ పూలే అని ఉమ్మడి మండలాల ఎపీఎం శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని మండల మహిళా సమాఖ్య భవనంలో ఏపీఎం శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయ్ పూలే 187వ జయంతి వేడుకలను వేరువేరుగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బడుగు, బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పించి వారిని చైతన్య పరిచిన మహానేత సావిత్రిబాయ్ అని అన్నారు. స్త్రీలకు పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యా, అంటరానితనం, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారని పేర్కొన్నారు. జనవరి 3 మహారాష్ట్రలోని నయాగావ్ గ్రామంలో జన్మించి కుల మత శాఢంత్వ వాదులకు బయపడకుండా సామాజిక విప్లవం కోసం అలుపెరుగని ఉద్యమాలు చేసిందని వారు అన్నారు. తెలుగు తల్లి మనకు చదువు నేర్పలేదని సావిత్రిబాయ్ పూలే నేర్పించిందని వారు గుర్తు చేశారు. మహిళలు సావిత్రిబాయ్ పూలేను స్మరించుకొని వాడవాడల్లో ఆమె వర్ధంతి, జయంతి వేడుకలను జరుపుకొని ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు అన్వర్‌పాష, ఆంజనేయులు, భీసన్న, తిరుపతమ్మ, బుక్‌కీపర్ నవనిత, మండల మహిళా సభ్యులు, ఎఐఎస్ఎఫ్ నాయకులు రాజు, మహేష్, భాస్కర్, మోశ, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం



మాట్లాడుతున్న నరేష్‌రెడ్డి

ఆత్మకూర్, జనవరి 3, మనం న్యూస్: తెరాస యువనాయకుడు తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా నియమించడం పట్ల టీఆర్ ఎస్వి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మారెడి నరేష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అతిధి గృహంలో బుధవారం టీఆర్ఎస్వి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు మారెడి నరేష్‌రెడ్డి మనంతో మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యను అభ్యసించిన నేపథ్యంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. రాజకీయ గురువుగా ఆయనను అభివర్ణించారు. చదువుతో పాటు తెలంగాణ రాష్ట్రం సీమాంధ్ర పాలనలో దోపిడికి గురైన పలు విషయాలను తమకు బోధించి ఉద్యమంలో కొనసాగేటట్లు చేశాడని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రధాన వ్యక్తి అని ఆయన అన్నారు. ఉద్యమంలో క్రియాశీల పాత్ర వ్యవహరించిన వారికి ముఖ్యమంత్రి సముచిత స్థానం కల్పించడం అభినందనీయమని కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన నాలుగు సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ప్రపంచంలోనే మొదటి స్థానం నిలిచి అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. వెనుకబడిన చేతి వృత్తులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌దేనని ధీమా వ్యక్తం చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు ప్రవేశపెట్టడంలో ముఖ్యమంత్రి ఆహార్నిశలు కృషి చేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు తెరాసకు బ్రహ్మరథం పడుతారని ఆయన జోస్యం చెప్పారు.

నాయీబ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

పెద్దమందడి,జనవరి3,మనంన్యూస్:ప్రతి మండల, గ్రామాలలో ఉన్న నాయిబ్రాహ్మణులు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఎదగాలని జిల్లా నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కృష్ణయ్య అన్నారు. పెద్దమందడి మండల పరిధిలోని జంగమాయపల్లి గ్రామంలో మండల స్థాయి నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం సభ్యులు అందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే సంఘాల ద్వారా అభివృద్ధి చెందుతారని అన్నారు. బ్యాంకులో అంక్షలు లేకండా వ్యక్తిగత రుణాలు చేతి వృత్తిదారులకు అందించాలని అన్నారు. విద్యా నేర్చుకున్నప్పుడే మనిషి విలువలు పెరుగుతాయని సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ భవనాలకు నిధులు ఏర్పాటు చేయాలని చెప్పారు. జంగమయపల్లి గ్రామ సమీపంలో కొమ్ములగట్టు దేవస్థానంపై కళ్యాణ కట్ట నిర్మాణానికి వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి నిధులు మంజూరు చేయడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బాలస్వామి, భాస్కర్, ఆరెపల్లి బాలస్వామి, రమేష్, రామస్వామి, శ్రీనివాసులు, గోవర్ధన్, వెంకటేష్, హరిబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణయ్య

గజల్ శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలి

మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కళావతమ్మ

వనపర్తి మనం ప్రతినిధి, జనవరి3, మనం న్యూస్: ప్రముఖ గజల్ గాయకుడు శ్రీనివాస్‌ను కఠినంగా శిక్షించాలని భారత జాతీయ జిల్లా మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. బుధవారం ఆమె ఒక ప్రకటనలో విడుదల చేశారు. సెలబ్రిటీగా పలువురికి ఆదర్శంగా, మార్గదర్శకంగా ఉండాల్సిన వ్యక్తి తన వద్ద చానెల్ ఉద్యోగం చేస్తున్న యువతిని లైంగికంగా వేధించడం సభ్యసమాజానికే తలవంపు అని అన్నారు. బతుకుదెరువు కోసం ఉద్యోగం చేసేందుకు వచ్చిన మహిళలకు తమ హోదా ఎరవేసి వారి అవసరాన్ని ఆసరా చేసుకొని వేధించడం దుర్మార్గం నీచాతినిచమని సెలబ్రెటీగా మహిళల జీవితాలతో ఆడుకునే శ్రీనివాస్‌పై చర్యలు తీసుకొని తగిన గుణపాఠం చెప్పాలని ఆమె కోరారు. మరో సారి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధైర్యంతో ఆ యువతి అతని అమానవీయతను బయట పెట్టడాన్ని అభినందిస్తున్నామని ఆమె అన్నారు. కేసును మరింత లోతుగా పరిశీలించి పని మనిషితో పాటు సంబంధం ఉన్న ఇతరులను పోలీసులు గుర్తించాలని డిమాండ్ చేశారు. గతంలో అతని వల్ల వేధింపులకు గురైన వారు నిర్భయంగా పోలీసులకు పిర్యాదు చేయాలని వారి పేర్లు బయట పడకుండా పోలీసులు జాగ్రత్త వహించి అండగా నిలవాలని కోరారు. ఇందులో మహిళా సమాఖ్య సభ్యులు జయ, శిరీష, జయమ్మ, వెంకటమ్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచిత గురుకుల కోచింగ్



సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్



సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

గోపాల్‌పేట, జనవరి3, మనం న్యూస్ : భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కులే మానవ హక్కులని నినదించిన మాతృమూర్తి గొప్ప సంఘసంస్కకర్త చదువుల తల్లి, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీలు, బాలికా విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయ్ పూలే జయంతిని మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో స్వేరోస్ ఇంటర్నెషనల్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, యుపీఎస్ పాఠశాలలో సావిత్రిబాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. అదే విధంగా మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాలలో సావిత్రిబాయ్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు. ఈ సందర్భంగా స్వేరోస్ ఆధ్వర్యంలో ఉచిత గురుకుల కోచింగ్ సెంటర్ ప్రారంభించడం జరిగిందని వార తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్చం రమాదేవి, ఉపాధ్యాయులు కల్పన, ఆనంద్, పీఈటీ వహీద్, సువర్ణ, చంద్రజ్యోతి, రాధ, నిర్మల, శివశంకర్, రత్నకుమార్, ఉమేశ్వర్‌రెడ్డి, సునిత, రవికుమార్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సురేష్, గ్రామ కమిటీ సభ్యులు మహేష్, బాలవర్ధన్, వంశీకృష్ణ, జీవన్, డెవిడ్, శంకర్, సురేష్, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచాలి

– జిల్లా విధ్యాధికారి సోమిరెడ్డి



భోదన వివరాలు తెలుసుకుంటున్న డీఈవో

నవాబ్‌పేట జనవరి 3,మనం న్యూస్: జిల్లాలో చదువుతున్న విద్యార్థులకు విద్యాప్రమాణాలు పెంచాలని జిల్లా విద్య అధికారి సోమిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు భోదనాంశాలపై చర్చించి వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రాబోయే పది పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి 10గ్రేడ్ ఫలితాలు సాదిస్తే సాధించిన ఫలితాల మేరకు రూ.50వేల నగదు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల లో నెలకొన్న సమస్యల గురించి చర్చించి తెలుసుకున్నారు. విద్యార్థులకు తగిన విధంగా అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని సూచించారు. ఫలితాలు సాధించేలా విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. అలాగే విద్యార్థులు ఇంటికి వెళ్లిన తర్వాత కూడా ఇళ్లలో ఖాళీగా ఆటలు ఆడకుండా విద్య పట్ల శ్రద్ద కనబర్చే విధంగా తల్లిదండ్రులు బాధ్యతగా వహించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలోని సమస్యలను పరిష్కరించే ందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం ఏమాత్రం కూడా వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నోడల్‌ఆఫీసర్, రజాక్, మురారి, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

నవాబ్‌పేట జనవరి 3,మనంన్యూస్: భారత మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పని చేసిన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను మండల దళిత సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అప్పటి బ్రిటీష్‌ఫరిపాలనలో పూర్తిగా చదువుకు దూరంగా ఉన్న మహిళలకు, బానిసతత్వాన్ని దూరం వదిలేసి చదువుపై ఏకాగ్రత సాధించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరుగాంచిన సావిత్రిబాయి అడుగు జాడల్లో ప్రతి ఒక్క మహిళా విద్యార్థినీలు ఉండాలని వారుఅన్నారు. ప్రతి మహిళ విద్య పట్ల అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష సావిత్రి బాయి పూలే ఆశయమన్నారు. అప్పటి నుంచి మహిళలకు విద్య నేర్పించడంలో తాను ముందుండి విద్యబోధనలు చెప్పినట్లు పేర్కొన్నారు. ఇప్పటికి చాలా గ్రామాల్లో చదువుకు దూరంగా ఉన్న మహిళలు వెంటనే విద్యపట్ల అవగాహన కల్పించి వారిని మరోసావిత్రిబాయి పూలేగా గుర్తించే విధంగా సమాజంలో ఉన్న సమాజంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రయ్య, ఆంజనేయులు, రాజేశ్, ఆనంద్, బక్క బాలయ్య, నర్సింహులు, కృష్ణయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎంఈవో సస్పెండ్‌ను ఆపాలి

– సస్పెండ్ ఆపకపోతే దర్నాలకు, రాస్తారోకోలకు సిద్ధం

– దళిత సంఘాల నాయకులు

నవాబ్‌పేట జన వరి 3,మనం న్యూస్:గత వారంలో నవాబ్‌పేట మండల విద్యా అధికారి అనంతప్ప సస్పెండ్‌ను ఆపాలని మండల విద్యా అధికారి సోమిరెడ్డిని మండల దళిత సంఘాల నాయకులు కేజీబీవీ పాఠశాల ఆవరణలో అడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను చులకన చేసి వారిపై సస్పెండ్ వేటువేయడం సరికాదన్నారు. జిల్లాలో అనేక సార్లు, అనేక ఉపాధ్యాయులు తప్పులు చేసినా విడిచిపెట్టి దళిత ఉద్యోగస్తుడైన ఎంఈవోపై సస్పెండ్ చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించి దళిత ఉద్యోగుడైన ఎంఈవో సస్పెండ్‌పై పూర్తిస్థాయిలో విచారించి సస్పెండ్‌ను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేని యడల జిల్లా వ్యాప్తంగా దర్నాలు, రాస్తారోకోలు చేయడానికి దళిత సంఘాల నాయకులు సిద్దంగా ఉన్నారని దళిత సంఘాల నాయకులు రాంచంద్రయ్య, ఆనంద్, కృష్ణయ్య , కొత్తపల్లి కృష్ణయ్య, లింగంపల్లి నర్సింహులు డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాఅధికారిపై అనేక విమర్శలు ఉన్నాయని దళిత సంఘాల నా య కులు తె లిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యం

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి3,మనంన్యూస్:ఆధునిక విద్యా ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని బీసీ ఐక్య సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుసిరెడ్డి స్వామి అన్నారు. బుధవారం పట్టణంలోని సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో విద్యా ఉద్యమాన్ని ప్రారంభించింది మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయ్ పూలే అని నమ్మిన సిద్ధాంతాలతో పూణేలో మొట్ట మొ దటి బాలికల పాఠశాలను ప్రారంభించారని ఆయన అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు ఆకాలంలోనే మధ్యాహ్న భోజనం ప్రారంభించారని సమాజంలోని బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, వితంతువు పునఃనిర్వాహకులకు అసమాన వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి నూతన వ్యవస్థ కోసం ప్రాణాలు సైతం పన్నంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేశారని చెప్పారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవాబ్‌పేట జనవరి 3,మనం న్యూస్ః మండల కేంద్రంలోని స్తానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనయ్య అద్యక్షతన, పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అనుసందానం అయిన పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణకు సహకరించిన అధికారులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. అదే విధంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాద్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయాలంటే విలువైన సమయం కేటాయించి వాటి అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి సంతోష్‌రెడ్డి, కృష్ణయ్య, యాదయ్య, చందు, ఉపాద్యాయులు, చందునాయక్, గులాం, చంద్రశేఖర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యపై వాడివేడిగా గ్రామసభ

పెద్దమందడి,జనవరి3,మనంన్యూస్ఃమండల కేంద్రంలోని గ్రామ పంచాయతి ఆవరణలో బుధవారం సర్పంచు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన గ్రామసభ కార్యక్రమంలో తాగునీటి సమస్యపై మహిళలు వాడివేడి నీటి సమస్యపై నిలదీశారు. వర్షకాలంలో చెరువులు నిండిన బోర్లు పుష్కలంగా నీటి సరఫరా అయిన ఒక ప్రాంతానికి మాత్రమే నీటి సరఫరా చేస్తున్నారు. మిగిలిన 3,4,5 వార్డులకు నీటి సరఫరాను నిలిపివేశారు. వెంబడే గ్రామ పంచాయతి సిబ్బంది ఈ వార్డులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.

ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి

పెద్దమందడి,జనవరి3,మనంన్యూస్ఃమండల కేంద్రంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయ్ పూలే జయంతి ఉత్సవాలను బుధవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే స్త్రీ పురుషుల అసమానాతలను, బాల్య వివాహాలను, వితంతువులకు అవగాహన కల్పించుట, లైంగిక వేధింపుల వారిపై పోరాటం చేసి నిరాక్షరాస్యులను పాగొట్టి గొప్ప స్త్రీ మూర్తి అని ఆయన కొనియాడారు. ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు వెంకటస్వామి, నర్సింహ్మా, బ్రహ్మం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీకి స్వేచ్ఛ కావాలి

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 3,మనం న్యస్ః స్త్రీకి సమాజంలో స్వేచ్ఛ కావాలని ఎఐఏడబ్ల్యూయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు అన్నారు. సావిత్రిబాయి పూలే 127వ జయంతి సందర్భంగా జిల్లా కమిటి ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. అరుణ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు హాజరై మాట్లాడారు. మను సిద్దాంతంలో స్త్రీలు చదువుకోవద్దని చెప్పే నీచ సిద్దాంతాన్ని వ్యతిరేకించి నిమ్న కులాల మహిళలకు చదువు నేర్పిన గొప్ప మాతృమూర్తి సావిత్రిబాయిపూలే అని, ఆమె అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అనేక పాఠశాలలు నెలకొల్పారని యావత్తు భారత మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం నాయకులు సుశీల, పద్మ, గౌషియా, పార్వతమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాము, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ పరిస్థితుల నుంచి మొక్కలను కాపాడాలి

రాష్ట్ర హరితహారం ప్రత్యేక అధికారి ఓఎన్‌డీ ప్రియాంకా


అధికారులతో మాట్లాడుతున్న హరితహారం ప్రత్యేక అధికారి

నల్లగొండ/మనం ప్రతినిధి : బుధవారం దేవరకొండ డివిజన్ చందంపేట మండలంలోని కోరుట్ల నర్సరీని, జగిల్లపురం నర్సరీని ఆమె తనిఖీ చేసారు. నర్సరీల పెంపకంపై వెంటనే తగు చర్యలు తీసుకోవల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరిగి 15 రోజుల్లో తాను వచ్చే నాటికి ఈ నర్సరీలో మార్పు కనపడాలని ఆమె అన్నారు. జులై నుండి నర్సరీలో పని చేసే వారికి ఉన్న బకాయిలను వెంనే చెల్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆమె అన్నారు. నర్సరీలలో పని చేసే వేజేస్ సిబ్బందికి ఎటువంటి బకాయిలు లేకుండా చూడాలని సంబంధిత అటవీ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. నర్సరీలో తనిఖీలో భాగంగా జాగిల్ల పురం నర్సరీ సందర్శించి అక్కడ ఉన్న మొక్కల పెంపకంపై సంతోషం వ్యక్తం చేసారు. నర్సరీ సెక్షన్ ఆఫీసర్ శ్రీదేవి, బీట్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి, వన సేవక్ అక్కడ పనిచేసే ఇద్దరు వేజేస్ సిబ్బందికి వేజెస్ చార్జీలు అందడం ఆలస్యం అయినప్పటికి, నర్సరీలో మొక్కల పెంపకానికి వారు చూపిన చొరవకు ఆమె అభినందించారు. ఇదే మాదిరిగా జిల్లాలోని అన్ని నర్సరీలలో సిబ్బంది సమిష్టిగా పనిచేసినట్లయితే ఒక్క మొక్క కూడా చనిపోయేందుకు ఆస్కారం లేదని అందుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరితహార కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చి అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తున్నపుడు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యం సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. జిల్లాకు వచ్చిన హరితహారం ప్రత్యేక అధికారి జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి వారు తిరిగి 15 రోజుల్లో నర్సరీ సందర్శించినప్పుడు నర్సరీలో పురోగతి కనపడాలని ఆయన అన్నారు. వారి వెంట దేవరకొండ ఆర్‌డీఓ లింగ్యానాయక్, డీఎఫ్ఓ శాంతారాం, ఎఫ్‌డీఓ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓ, తహసిల్దార్, అటవి శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


స్వచ్ఛసర్వేక్షన్ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్


తడి, పొడి బుట్టలను పంపిణిచేస్తున్న చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్

స్వచ్ఛసర్వేక్షన్ యాప్‌పై పొదుపు సంఘాల మహిళలకు అవగాహన ర్యాలీ

భానుపురి, జనవరి 3, మనంన్యూస్ : స్వచ్ఛసర్వేక్షన్–2018పై పొదుపు సంఘాల మహిళలకు మంగళవారం అవగాహన ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్ స్థానిక 31,9 వార్డులో ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు బాధ్యతతోనే స్వచ్ఛసర్వేక్షన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ వార్డులో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు బాధ్యతగా ఉండాలన్నారు. అదే విధంగా అధికారులు వార్డు ప్రజలను చైతన్యపర్చి యాప్ యొక్క వివరాలను తెలియజేయాలని కోరారు. తడి, పొడి చెత్తలను వేరుచేసి మున్సిపల్ ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడడాన్ని నిషేదించి భవిష్యత్ తరాలను రక్షించుకుందామని సూచించారు. ప్రతి ఇంట్లో ఆరు మొక్కలను పెంచి స్వచ్ఛమైన గాలి, వాతావరణాన్ని ఏర్పాటుచేసుకోవాలని కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జనను నిషేదించి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసి భారతదేశం సూర్యాపేటను గౌరవించేలా చేసి జాతీయ అవార్డును మరొసారి దక్కించుకునేందుకు సహకరించాలని కోరారు. అనంతరం తడి, పొడి బుట్టలను పంపిణిచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చల్లమల్ల నర్సింహ్మా, రంగినేని ఉమా లక్మణ్‌రావు,శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, గౌస్, పొదుల సంఘాల మహిళలు పొదుల సంఘాల మహిళలు, వార్డు ప్రజలు పగిళ్ల వెంకన్న, చంద్రకళ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ సిబ్బందికి బకాయిలు చెల్లించాలి

• జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్

నల్లగొండ/మనం ప్రతినిధి : హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం జులై నుండి నర్సరీలలో పనిచేసే వేజేస్ సిబ్బందికి రావాల్సిన బకాయిలను చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. బుధవారం దేవరకొండ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమిక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి ప్రత్యేకత ఇచ్చి దానికి కావల్సిన నిధులను ఎప్పటికప్పుడు మంజూరీ చేస్తుందని, గత రెండు, మూడు నెలలు బకాయీలను వెంటనే చెల్లించేందుకు ప్రభుత్వ హరితహారం ప్రత్యేక అధికారితో చర్చించి చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ప్రతీ నర్సరీలో మొక్కలను శ్రద్ధగా చూడాలని, సిబ్బందికి అవగాహన లేకపోతే అవగాహన ఉన్న సిబ్బందితో పనులను చేయించాలని, మొక్కల విషయంలో అశ్రద్ధ చూపరాదని ఆయన అన్నారు. త్వరలో హరితహారంపై సంబంధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. వచ్చే సంవత్సరానికి హరితహారం యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆయన అన్నారు. డివిజన్ పరిధిలో చెల్లించే వివిధ రకాల పెంక్షన్‌లపై సంబంధిత అధికారులతో వివరాలు ఆయన తెలుసుకున్నారు. బయోమెట్రిక్ ఖచ్చితంగా వినియోగించాలని సంబంధిత ఎంపీడీఓ లను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్‌డీఓ లింగ్యానాయక్, డీఎఫ్ఓ శాంతారాం, ఎఫ్‌డీఓ సుదర్శన్ రెడ్డి, ఎంపీడీఓలు, పీపీడీఓలు, స్థానిక తహసిల్దార్, సంబందిత రెవిన్యూ, అటవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దళితుల పక్షపాతి


సమావేశంలో మాట్లాడుతున్న దళిత నాయకులు మసీదు రాము

నాగార్జునసాగర్ (ఫైలాన్ కాలని), జనవరి 3 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం సిద్ధించే తరుణంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిలోకం ప్రథమ పాత్ర పోషించారని ఇందులో భాగంగానే దళిత ఉద్యమ నాయకుడు శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు సాగర్ టీఆర్ఎస్ దళిత నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎస్సీ నాయకులు మసీదు రాము మాట్లాడుతూ కేసీఆర్‌కు దళితులపట్ల ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పదవులు ఆశించకుండా పార్టీ కోసం శ్రమించిన వారిని సీఎం కేసీఆర్ మరిచిపోలేదని అందుకు శ్రీనివాస్‌ను ఎన్నుకోవడం ప్రత్యేక నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.లక్ష్మణ్‌నాయక్, పట్నం తిలక్, పవన్, చిన్న అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి ఉమ్మడి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

హుజూర్‌నగర్‌టౌన్, జనవరి3 మనంన్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక దద్దనాల చెరువు కాలనీలో విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి ఉమ్మడి రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్స్ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఈపోటీలలో విజేతలైన వారికి ప్రథమ బహుమతి రూ.12,116లు, ద్వితీయ బహుమతి రూ.10,116లు, తృతీయ బహుమతి రూ.7,116 లు , చతుర్ధ బహుమతి రూ.4,116లు అందించనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్స్‌లో పాల్గొనే వారు 7095081481, 8977448829 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నూతన బస్సు ప్రారంభం



వలిగొండ, జనవరి 3 మనం న్యూస్ : సుంకిశాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వెంకటాపురం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం యాదగిరిగుట్ట నుండి డిపో నుండి నూతన బస్సును బుధవారం సుంకిశాలలో ప్రారంభించారు. ఈ బస్సు యాదగిరిగుట్ట నండి సుంకిశాల వెంకటేశ్వరాలయం, మత్స్యగిరికొండ రోజుకు మూడు ట్రిప్పులు నడుస్తుందని డిపో మేనేజర్ కిషన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరిగుట్ట చైర్మన్ తుమ్మల వెంకట్‌రెడ్డి, డిపో మేనేజర్ కిషన్‌రావు, ఈఓ గుత్తా మనోహర్‌రెడ్డి, సుంకిశాల సర్పంచ్ పైళ్ల సంధ్యారాణి ఆనందర్‌కుమార్ రెడ్డి, బుచ్చిరెడ్డి, జగన్, బుచ్చయ్యా, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



డిండి మనం న్యూస్ జనవరి 03 : శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సందర్భంలో మంద కృష్ణమాదిగను ఎందుకు అరెస్టు చేయించారు చెప్పాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేసినట్లు మండల అధ్యక్షులు జంతుక రేణయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గత ఇరవై నాలుగు సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తూ మాదిగ ఉప కులాలకు అన్ని విధాల సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందాలని పోరాటం చేస్తున్నరు. కానీ కెసిఆర్ ప్రభుత్వం అడుగడుగునా అనగదొక్కే ప్రయత్నం చేస్తుదని తెలంగాణ ఉద్యమంలో ఎంతో మందిని ఆత్మ బలిదానాలు చేయించారని ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఏనాడు ఉధృతస్థాయికి చేయలేదని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం మాదిగలను ఎందుకు అనగదొక్కే ప్రయత్నం చేస్తుందో మాకు తెలుసునని, రాబోయే ఎలక్షన్లలో దాని ఫలితం ఎలా ఉంటదో చవిచూస్తారని కెసిఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ఎమ్ఎస్ఎఫ్ మండల ఇంచార్జి బొడ్డు శ్రీకాంత్, రవి, కుమార్, హరీష్ ,తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి అందరు సహకరించాలి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళికప్రకాష్



భానుపురి, జనవరి 3, మనం న్యూస్ : పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయలు కల్పించేందకు కృషిచేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్ అన్నారు. 9వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులు 6.20లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు ఆమె శంఖుస్ధాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టణంలో అండర్ డ్రైనేజి ద్వారానే శానిటరీ సమస్య తీరుతుందని పేర్కొన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి సహాకారంతో మెరుగైన వసతులతో పేటను సుందర పట్టణంగా తీర్చిదిద్దుతానన్నారు. అభివృద్ధికి ప్రజలందరు సహాకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగినేని ఉమా లక్ష్మణ్‌రావు, మున్సిపల్ ఏఈ రాజారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు రాష్ట్రాల ఎంఆర్‌పిఎస్ రాజకీయ శిక్షణ తరగతులు

నాగార్జునసాగర్ (ఫైలాన్ కాలని), జనవరి 3 మనం న్యూస్: నాగార్జునసాగర్ విజయవిహార్‌లో రాజకీయ శిక్షణ తరగతులను ఈనెల 6,7వ తేదిలలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో జరుగుతాయని జిల్లా ఎంఆర్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేడి పాపయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాల శిక్షణ తరగతులకు అతిధులుగా కంచె అయిలయ్య, గద్దర్, అల్లం నారాయణ, శ్రీనివాస్, కృపాకర్ మాదిగలు పాల్గొంటారని ఆయన తెలిపారు. రెండు రోజుల శిక్షణ తరగతులలో మాదిగ, మాదగ ఉపకులాల ఔన్నత్వాన్ని, ఆత్మగౌరవంతో పాటు ఎస్సీ వర్గీకరణ, మాదిగల సంక్షేమం, ఓటు చైతన్యం, డప్పు, చెప్పు 2000 పెన్షన్, విద్యా, ఉద్యోగ, నిరుద్యోగ, రాజకీయ మాదిగల ఎదుగుదలకు రెండు రాష్ట్రాల శిక్షణ తరగుతులలో కొనసాగుతాయని తెలిపారు. సీఎం కేసీఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదాపు విక్రమ్, మంద కిషోర్, క్రాంతికుమార్, ప్రభ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి లతీబ్‌షా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

• ముస్తాబైన గుట్టపై ఉన్న దర్గా • ఏర్పాట్లు పూర్తిచేసిన కమిటీ సభ్యులు

నల్లగొండ టౌన్, జనవరి 3 మనం న్యూస్ : నేటి నుండి వారం రోజుల పాటు నిర్వహించే పట్టణంలోని సయ్యద్ లతీబ్‌షా దర్గా ఉత్సవాల కోసం ఏర్పాట్లు పూర్తయ్యాయి. 4వ తేదిన గురువారం సాయంత్రం పట్టణంలో గందం ఊరేగింపును నిర్వహించనున్నారు. ఈ ఊరేగింపు హైద్రాబాద్ రోడ్‌లోని మదీనా మసీదు నుండి క్లాక్‌టవర్, పాత బస్తీ మీదుగా లతీబ్‌షా గుట్ట వరకు తీసుకెళ్లనున్నారు. ఊరేగింపును ప్రారంభించడానికి ఎస్పీ శ్రీనివాసరావు, కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు హాజరు కానున్నారు. 5వ తేదిన శుక్రవారం ఉర్సు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 6వ తేదిన మూడవ రోజు బెంగుళూరు ఖవ్వాలి బృందంచే ఉర్దు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఉర్సు వద్ద ఇప్పటికే వివిద రకాల దుకాణాలు, పిల్లలు ఆడుకునే రంగుల రాట్నం, ఉయ్యాలలు వంటి దుకాణాలు వెలిసాయి.



దర్గా నేపథ్యం... చరిత్ర...

ఇరాన్ దేశానికి చెందిన సయ్యద్ లతీబ్‌షా మత బోధనలు చేయడానికి క్రీస్తుశకం 950 సంవత్సరంలో దేవరకొండ ప్రాంతానికి వచ్చారు. అప్పటి నుండి నల్లగొండ ప్రజలు తమ ప్రాంతం నుండి గుట్ట వద్దకు వచ్చి బోధనలు చేయాలని కోరారు. దీంతో ఆయన నల్లగొండలోని గుట్టపైకి వచ్చి బోధనలు చేయడం ప్రారంభించారు. గుట్టపైన ఆయన బోధనలు చేయడంతో గుట్టకు లతీబ్‌షా దర్గా గుట్ట అని పేరు వచ్చింది. గుట్టపైన లతీబ్‌షా బోధనలు చేసే సమయంలో వర్షాలు బాగా కురిసేవని, కరువు ఉండేది కాదని నానుడి ఉంది. వివిద సమస్యలతో బాధపడే వారికి ఆయన తన మహిమలతో బాగుచేసేవారని చరిత్ర చెబుతోంది. బోధనలు చేస్తున్న లతీబ్‌షా గుట్టపైనే మరణించారు. ఆయన సమాధి కూడ గుట్టపైనే ఉంది.


ముస్తాబైన లతీబ్‌షా దర్గా

ఉర్సుకు ఏర్పాట్లు పూర్తి... సమీ ఉల్లాఖాద్రీ దర్గా మతవల్లి...

ఉర్సు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. వారం రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఏలాంటి ఆసౌకర్యం కలగకుండా మున్సిపాల్టీ ఆద్వర్యంలో మౌళిక వసతులను కల్పించడం జరిగింది. మున్సిపాల్టీ నిధులతో గుట్టపై ఉన్న మెట్లను మరమ్మత్తులు చేయడంతో పాటు సున్నాలు వేయడం జరిగింది.

తిప్పర్తిలో పలుచోట్ల సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు


సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

తిప్పర్తి, జనవరి 3 మనం న్యూస్ : భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు తిప్పర్తి మండల కేంద్రంలో బుధవారం ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే బహుజనులకు దేశంలో మొట్టమొదటి సారి పాఠశాలలను ప్రారంభించారని, సమాజంలో ఎన్నో అవమానాలు ఎదురైన మడమ తిప్పని దిశాలిగా ఆమె కేవలం నాలుగు సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలు ప్రారంభించి ఉచిత విద్యను అందించారని, దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన ఘనత సావిత్రిబాయి పూలేదేనన్నారు.

టీమాస్ ఫారం ఆధ్వర్యంలో.........

టీమాస్ ఫారం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి భీమగాని గణేష్ మాట్లాడుతూ ఆమె దళితుల, స్త్రీల విద్యావ్యాప్తికి కృషిచేశారని ఆమె జీవిత కాలంలో 52 పాఠశాలలు ప్రారంభించారని, మానవ హక్కుల గురించి సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య



పరచడానికి 1852లో సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని స్థాపించిందన్నారు. ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మణరావు, సర్వారం సర్పంచ్ మన్నెం బిక్షం, సిపిఐ మండల అధ్యక్షులు రొట్టెల రమేష్, సిఐటియు కార్యదర్శి శశిధర్, సుంకరి వెంకన్న, సైదులు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి నుంచి రేషన్ దుకాణాలలో బయోమెట్రిక్ అమలు

- డీఎస్‌ఓ అనురాధ


మాట్లాడుతున్న అనురాధ

హుజూర్‌నగర్, జనవరి 3 మనం న్యూస్: ఫిబ్రవరి నుంచి అన్ని రేషన్ దుకాణాలలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు డీఎస్ఓ అనురాధ అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం హుజూర్ నగర్, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్ళచెరువు చింతలపాలెం మండల పరిధిలోని రేషన్ డీలర్లకు బయోమెట్రిక్ విధానంపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్ఓ అనురాధ ముఖ్య అతిధిగా హజరై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజాపంపిణి పథకం ద్వారా అందిస్తున్న నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు చేరేలా, అక్రమాలను అరికట్టేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలుచేసినట్లు తెలిపారు. ఈ విదానం ద్వారా డీలర్లు అవకతవకలకు పాల్పడకుండా నిరోధించవచ్చునన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 609 రేషన్ దుకాణాలకు ఈ బయిమెట్రిక్ మిషన్లుపంపిణి చేసి డీలర్లకు మిషనలా పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లును పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎం రాంపతి, ఆర్డీఓ భిక్షానాయక్, ప్రోగ్రాం ట్రైనర్ కాశీవిశ్వనాథ్, తహశీల్దార్లు చంద్రశేఖర్, విజయశ్రీ, యాదగిరి, దేవకర్ణ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.


డీలర్లకు బయోమెట్రిక్ మిషన్లు అందచేస్తున్న డీఎస్ఓ

నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

వలిగొండ, జనవరి 3 మనం న్యూస్ : ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు బుధవారం ఉదయం 10 గంటలకు వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో వలిగొండ పైళ్ల శేఖర్‌రెడ్డి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయనాయక్ తెలిపారు. రుణాలు మంజూరైన లబ్దిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కులను తీసుకోవాలని ఎంపీడీఓ కోరారు.

మనం మార్గం
గురువారం
4 | జనవరి
2018
www.manamnews.com

1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీ తోపాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
   1) వావిలాల గోపాలకృష్ణయ్య
   2) తెన్నేటి విశ్వనాథం
   3) అయ్యదేవర కాళేశ్వరరావు
   4) ఎర్నేని సుబ్రమణ్యం
2. కిందివాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
   1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
   2) గైడ్ టు జాగ్రఫీ
   3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ
3. ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్‌ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
   1) 1784 2) 1786
   3) 1788 4) 1792
4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
   1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
   3) మీర్ మహబూబ్ అలీఖాన్
   4) మీర్ ఉస్మాన్ అలీఖాన్
5. కిందివాటిలో సరైన జత ఏది?
   1) కాకినాడ బాంబు కేసు - ప్రతివాది వెంకట భయంకరాచారి
   2) సీతానగర ఆశ్రమం - తూర్పుగోదావరి
   3) చిదంబరం పిళ్లై - తిరునల్వేలి కేసు
   4) పైవన్నీ సరైనవే
6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
   1) దేశీయకొండ పట్టణం
   2) వాలికొండాపురం
   3) బేతవోలు 4) రేవతీ ద్వీపం
7. ఎవరిని వివాహమాడడంతో ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్‌కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
   1) కేథరిన్ 2) మేరీ
   3) ఇసబెల్లా 4) విక్టోరియా
8. పోర్చుగీసువారు గోవాను శ్రీకృష్ణదేవ రాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించార?
   1) 1509 2) 1510
   3) 1515 4) 1527
9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
   1) లార్డ్ హెన్నీ హార్డింజ్
   2) చార్లెస్ మెట్‌కాఫ్
   3) లార్డ్ విలియం బెంటింక్
   4) లార్డ్ ఎల్లెన్‌బరో
10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె.కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
    1) 1914 2) 1916
    3) 1918 4) 1920
11. మొదటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ప్రారంభించినవారెవరు?
    1) రెండో చార్లెస్ 2) రెండో జేమ్స్
    3) ఐదో కింగ్ జార్జి 4) మొదటి చార్లెస్
12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశారు?
    1) 1806 2) 1816
    3) 1818 4) 1822
13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
    1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
    2) మాగంటి అన్నపూర్ణమ్మ
    3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
    4) యామినీ పూర్ణతిలకం
14. కిందివారిలో బొబ్బిలి యుద్ధంతో సంబంధం లేనివారు?
    1) తాండ్ర పాపారాయుడు
    2) విజయరామరాజు
    3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్
15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైనవారెవరు?
    1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    2) ఎ.సి.మజుందార్
    3) మోతీలాల్ నెహ్రూ
    4) చిత్తరంజన్‌దాస్
16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
    3) సోంప్రకాశ్ 4) వేద ప్రకాశ్
17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
    1) 1950 ఏప్రిల్ 18
    2) 1951 మే 16
    3) 1950 మే 16
    4) 1951 ఏప్రిల్ 18
18. గాంధీ - ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి5) ఎక్కడ జరిగింది?
    1) వారణాసి 2) పూణె
    3) వార్ధా 4) ఢిల్లీ
19. రాజసౌధముల నగరం అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
    3) జైపూర్ 4) కలకత్తా
20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
    1) మెహదీ నవాజ్‌జంగ్
    2) వినాయకరావు కొరాట్కర్
    3) దిగంబరరావు బిందూ
    4) జి.ఎస్.మేల్కోటి
21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
    1) హైదరాలీ 2) టిప్పుసుల్తాన్
    3) నిజాం ఆలీఖాన్ 4) సలాబత్ జంగ్
22. వందేమాతరం ఉద్యమం సమయంలో 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
    1) యూకో బ్యాంక్ 2) ఆంధ్రా బ్యాంక్
    3) ఇండియన్ బ్యాంక్
    4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
    1) ఆదోని 2) ముండ్లపాడు
    3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ
24. స్వరాజ్ అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
    1) 1906 2) 1908
    3) 1909 4) 1910
25. యంగ్ బెంగాల్ ఉద్యమం ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
    1) 1824 2) 1826
    3) 1828 4) 1832
26. కిందివారిలో మహర్షి అనేది ఎవరి బిరుదు?
    1) మోతీలాల్ నెహ్రూ



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
హిస్టరీ

    2) బులుసు సాంబమూర్తి
    3) సి.రాజగోపాలాచారి 4) సి.ఆర్.దాస్
27. బెంగాల్ టైగర్ అని ఎవరిని పిలిచేవారు?
    1) రాబర్ట్ క్లైవ్ 2) లార్డ్ కారన్‌వాలీస్
    3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ
28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
    1) 1813 చార్టర్ చట్టం
    2) 1833 చార్టర్ చట్టం
    3) 1781 జుడికేచర్ చట్టం
    4) 1793 చార్టర్ చట్టం
29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్‌దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశారు?
    1) ఒడిశా 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) బెంగాల్
30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ ఎవరు?
    1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
    3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ
31. భారతదేశంలో విప్లవాల కేంద్రం అని పిలిచే ప్రాంతం ఏది?
    1) దండి 2) చంపారన్
    3) మీరట్ 4) కాన్పూర్
32. షాబందర్ అధికారి విధి?
    1) అంత:పుర విషయాలు
    2) విద్యా విషయాలు
    3) ఓడరేవు విషయాలు
    4) యుద్ధ విమానాలు
33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలివెళ్లిపోయారు?
    1) 1954 2) 1959
    3) 1961 4) 1962
34. శిశిరకుమార్ ఘోష్ అమృత్ బజార్ పత్రికను ఎక్కడి నుంచి ప్రచురించారు?
    1) కలకత్తా 2) మద్రాస్
    3) బొంబాయి 4) కాన్పూర్
35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
    1) వెల్లస్లీ నిధి 2) బెంటింక్ నిధి
    3) మెట్కాఫ్ నిధి 4) క్లైవ్ నిధి
36. పూనా ఒప్పందం అంటే?
    1) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
    2) షెడ్యూల్ కులాలవారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
    3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాలవారికి కేటాయింపు
    4) షెడ్యూల్ కులాలవారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం
37. కిందివాటిలో సరైన జత ఏది?
    1) యానాం - ఫ్రెంచ్
    2) గోవా - పోర్చుగీసు
    3) పులికాట్ - డచ్చి
    4) పైవన్నీ సరైనవే
38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
    1) సి.రాజగోపాలాచారి
    2) లార్డ్ మౌంట్‌బాటన్
    3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
    4) కె.ఎం.ఫణిక్కర్
39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
    1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
    3) సికిందర్‌లోడి 4) ఇబ్రహీంలోడి
40. దాదాబాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
    1) ది లండన్ ఇండియన్ సొసైటీ
    2) ఇండియన్ అసోసియేషన్
    3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
    4) లండన్ పార్సీ సొసైటీ
41. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలిగా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
    1) 1905 2) 1907
    3) 1910 4) 1912
42. పాలేరు అనే నాటకం రాసిందెవరు?
    1) ఎండ్లూరి సుధాకర్
    2) కత్తి పద్మారావు
    3) బొజ్జా తారకం 4) బోయి భీమన్న
43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
    1) పోర్చుగీసువారు 2) డచ్చివారు
    3) బ్రిటిషర్లు 4) ఫ్రెంచ్‌వారు
44. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) ప్రపుల్ల చంద్రరాయ్ - బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
    2) కామన్‌వీల్ పత్రిక - అనిబిసెంట్
    3) ప్రాచ్య కళల అధ్యయన కేంద్రం - అవనీంద్రనాథ్ ఠాగూర్
    4) రిప్పన్ కళాశాల సాపన - డబ్ల్యూసీ బెనర్జీ
45. పోర్చుగీసువారితోపాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
    1) హ్యూజినాట్స్ 2) ప్యూరిటర్లు
    3) టాబరెట్లు 4) జెస్యూట్లు
46. మైకేల్ మధుసూధన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
    1) కన్నడం 2) బెంగాలీ
    3) పంజాబీ 4) ఒరియా
47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
    1) మొదటి షా ఆలం
    2) బహదూర్‌షా జాఫర్
    3) ఔరంగజేబు 4) షాజహాన్
48. అమర్ సోనార్ బంగ్లా గీతాన్ని రాసినవారెవరు?
    1) మైకేల్ మదుసూదన్ దత్
    2) ముల్కరాజ్ ఆనంద్
    3) దీనబంధు మిత్ర
    4) రవీంద్రనాథ్ ఠాగూర్
49. ఇంగ్లండ్‌లో ఉన్న ఇండియన్ హౌస్ ఎవరి కార్యాలయం పేరు?
    1) ఎస్ఎ డాంగే 2) వి.డి.సావర్కర్
    3) దాదాబాయ్ నౌరోజీ
    4) శ్యాంజీ కృష్ణవర్మ
50. 1930లో ముస్లింలీగ్ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
    1) పాట్నా 2) అలహాబాద్
    3) లాహోర్ 4) ఢాకా
51. కలకత్తా చీకటి గది ఉదంతం నాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
    1) వర్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
    3) వాట్సన్ 4) డ్రేక్
52. కిందివాటిలో సరైన జత ఏది?
    1) రామ్‌గడ్ ఐఎన్‌సీ - 1940
    2) సేనాపతి బాపట్ - అభినవ భారతి
    3) ఓరుగంటి వెంకటసుబ్బయ్య - పల్లిపాడు ఆశ్రమం
    4) పైవన్నీ సరైనవే
53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
    1) 1764 అక్టోబర్ 22
    2) 1791 నవంబర్ 16
    3) 1757 ఆగస్టు 12
    4) 1765 జూన్ 20
54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
    1) రామ్సే మెక్‌డోనాల్డ్
    2) లాయిడ్ జార్జి
    3) గ్లాడ్‌స్టోన్ 4) స్టాన్లీ బాల్డ్విన్
55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
    1) లాంగల్ 2) ది సోషలిస్ట్
    3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4;	2) 3;	3) 1;	4) 1;
5) 4;	6) 2;	7) 1;	8) 2;
9) 1;	10) 2;	11) 3;	12) 3;
14) 4;	15) 4;	16) 2;	17) 4;
18) 4;	19) 4;	20) 3;	21) 2;
22) 3;	23)4;	24) 1;	25) 1;
26) 2;	27) 4;	28) 3;	29) 2;
30) 2;	31) 4;	32) 3;	33) 1;
34) 1;	35) 4;	36) 3;	37) 4;
38) 2;	39) 3;	40) 1;	41) 2;
42) 4;	43) 1;	44) 4;	45) 4;
46) 2;	47) 3;	48) 4;	49) 4;
50) 2;	51) 4;	52) 4;	53) 1;
54) 2;	55) 2.		

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏది?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్జీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ప్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్టులు 2) అమైలోప్లాస్టులు
3) క్రొమోప్లాస్టులు 4) క్లోరోప్లాస్టులు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనునాదం
3) ట్రాన్స్‌లోకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్త దశ

18. క్షయకరణ విభజనలో పారాగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హప్‌మిస్టర్ 2) హాబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) ఖైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతరఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటాలమ్

31. సాంటాలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రొసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సీన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహారి బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రోటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోఫోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్కోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సిక్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలెటికా
ii) ట్రిపనోమా గాంచియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ప్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-పాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్ మొక్కలు
i) ఎల్ఎస్‌డి a) ఎరిత్రోక్సెలాన్
ii) కెఫిన్ b) కాఫియా అరాబికా
iii) కొకైన్ c) కెన్నాబిస్
iv) హసిస్ d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 1; 4) 4; 5) 1; 6) 2; 7) 4; 8) 1; 9) 1; 10) 4; 11) 3; 12) 3; 13) 4; 14) 3; 15) 4; 16) 2; 17) 2; 18) 3; 19) 2; 20) 1; 21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 3; 27) 3; 28) 4; 29) 3; 30) 2; 31) 3; 32) 2; 33) 4; 34) 1; 35) 1; 36) 4; 37) 1; 38) 3; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 2; 44) 2; 45) 2; 46) 4; 47) 1; 48) 2; 49) 2.

8న జరిగే
శోభయాత్రకు పరిశీలన ఏర్పాట్లు



పరిశీలన చేస్తున్న ఆలయ కమిటి సభ్యులు

హుజూర్‌నగర్, జనవరి3 మనంన్యూస్‌: ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 8న నిర్వహించే శోభయాత్ర కార్యక్రమానికి బుధవారం నగర పంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్ ముడుంబై రంగాచార్యులు కమిటి సభ్యులతో కలిసి స్థల పరిశీలన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవేణు గోపాల సీతారామచంద్రస్వామి దేవాలయం నుంచి స్థానిక పొట్టిశ్రీ రాము ల సెంటర్ వరకు దేవాతామూర్తుల ఉత్సవ విగ్రహాలను వివిధ వాహనాలపై ప్రత్యేకంగా అలంకరించి నిర్వహించనున్న శోభయాత్రలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముడుంబై రామకృష్ణామాచార్యులు, కోట సూర్యప్రకాశ్‌రావు, బాస్కరుని రామరావు, జడ శ్రీనివాస్, యర్రంశెట్టి పిచ్చయ్య, కామిశెట్టి కిరణ్, రామలక్ష్మణాచార్యులు, శ్రీనివాసచార్యులు, జగన్నాథచార్యులు, అర్చకులు భాస్కరాచార్యులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

హుజూర్‌నగర్‌రూరల్, జనవరి3 మనంన్యూస్‌: హుజూర్‌నగర్ మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీ క్యాలెండర్‌ను బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పీఆర్టీయూ అధ్యక్ష కార్యదర్శులు బొల్లు రాంబాబు, జితేందర్‌రెడ్డిలు హజరైనారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకరయ్య, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘ నాయకులు ఎస్.దేవుడు, ఉపేందర్, మన్నెం వెంకటరెడ్డి, మాతంగి ప్రభాకర్‌రావు, నరేష్, కోటయ్య, వలి, శ్రీనునాయక్, శ్రీనివాస్; వెంకటయ్య, షరిమళ, వీరమ్మ, సీత, వేముల శ్రీను, అంకతి శ్రీను, సురేష్, వెంకటరమణ, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వలిగొండ, జనవరి 3 మనం న్యూస్:మండల కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శివ, ఎంఆర్‌పిఎస్ మండల అద్యక్షులు మల్లేష్ గౌడ్, దిలీప్, బత్తిని బిక్షపతి గౌడ్, మహేందర్, అజాం, గ్రంథాలయ ఇన్‌చార్జీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

7వ తేదిన పోపా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ రూరల్, జనవరి 3 మనం న్యూస్:ఈనెల 7వ తేదిన పట్టణంలోని పద్మశాలి భవన్‌లో పోపా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావిరాల నర్సయ్య, గూడ వెంకటేశ్వర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పద్మశాలి భవన్‌లో ఉద్యోగులు, బంధువులు, కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

సావిత్రిభాయిపూలే 187వ జయంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీసీ సంఘం నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్, జనవరి3 మనం న్యూస్‌: భారతజాతి యావత్తూ గర్వించదగ్గ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయిపూలేనని మండల విద్యాధికారి లక్‌పతినాయక్ అన్నారు. సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఎన్నెస్పీ క్యాంపు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హజరై సావిత్రిభాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె జీవితాన్ని నేటి తరం మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం.వి. యతిపతిరావు, ఉపాధ్యాయులు అరుణ, గుర్రం రామకృష్ణారెడ్డి, శివయ్య, హేమావతి, శాంతి, అనిత, మానస, ఆడమ్‌కుమార్, రవికిషోర్, శార ద, మౌనిక, దుర్గాప్రసాద్; విద్యార్థులు పాల్గొన్నారు.

పీడీయస్‌యూ ఆధ్వర్యంలో

పీడీయస్‌యూ ఆధ్వర్యంలో సావిత్రి భాయిపూలే జయంతి వేడుకల సందర్భంగా స్థానిక గాయత్రీ జూనియర్ కళాశాల సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి నాగన్న, సీపీఐయంఎల్ న్యూడెమెక్రసీ డివిజన్ కార్యదర్శి బాదె రాములు ముఖ్య అతిథిగా హజరై మాటాడుతూ నాటి సమాజంలో ఉన్న కట్టుబాట్లను ఎదిరించి ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయురాలుగా ఎందరో మహిళ లకు విద్యాబుద్దులు నేర్పించిన గొప్ప మహిళ సావిత్రిబాయిపూలే అన్నారు. ఈ కార్యక్ర మంలో పీడీయస్‌యూ నాయకులు ఎస్.భిక్షం, చందర్‌రావు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటర మణ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ సంఘం ఆధ్వర్యంలో

గరిడేపల్లి, జనవరి3 మనంన్యూస్ : భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యా యురాలు సావిత్రిభాయిపూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షే మ సంఘం రాష్ట్ర నాయకులు మాచర్ల శ్రీనివా స్ మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం, విద్య కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సావిత్రి భాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు విజయ్‌కుమార్, మట్టయ్య, కోమరాజు నర్సింహ్మారావు, పెండెం వెంకటేశ్వర్లు, సోమయ్య, బొమ్మ వెంకటేశ్వర్లు, రాంసైదులు, సైదులు, భిక్షం, శేషగిరి, వెంకటేశ్వర్లు, మాదార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీయం బృంద క్షేత్ర పర్యటన



మాట్లాడుతున్న పులిచింతల వెంకటరెడ్డి

హుజూర్‌నగర్, జనవరి3 మనంన్యూస్‌: ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో జనవరి 15 వరకు క్షేత్ర పర్యటన చేస్తున్నట్లు సీపీయం జిల్లా కమిటి సభ్యులు పులిచింతల వెంకటరెడ్డి అన్నారు. గురువారం సీపీయం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో కమిటిలు వేసి వార్డుల వారీగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొని జనవరి 16 నుంచి 19 వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలను నిర్వహిస్తామన్నారు. 22న జిల్లా కలెక్టరేటు ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజా సంఘాలు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీయం పట్టణ కార్యదర్శి నాగారపు పాండు, పల్లె వెంకటరెడ్డి, శీలం శ్రీను, పిట్టల నాగేశ్వరరావు, ఇందిరాల నర్సయ్య, శ్రీనివాసు, వెంకటనారాయణ, వెంకన్న, వెంకటేశర్లునాయక్ లు పాల్గొన్నారు.

దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఐఈఓ రుద్రంగి రవి

హుజూర్‌నగర్, జనవరి3 మనంన్యూస్‌: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని బుధవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి రుద్రంగి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఉచిత బస్‌పాసు, పరీక్ష ఫీజు, మధ్యాహ్న భోజన పథకం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్ స్థాయి నుంచి మంచి లక్షణాలు ఎంచుకోవాలన్నారు. దాత పూరే వెంకయ్య దంపతులను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, అధ్యాపకులు ఎల్. మేరి, జి.శ్రీను, జె.శ్రీనివాస్, సైదులు, శ్రీనివా స్‌రెడ్డి, నర్సింహ్మా రావు, హేమచందర్, మహేష్, రమేష్, రాంమూర్తి, అంజయ్య, రమణారెడ్డి, గోపిక, సునిత, ఉపేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ శ్రీనివాస్

హుజూర్‌నగర్, జనవరి3 మనం న్యూస్‌: పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కావాలని నగర పంచాయితీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 5, 6, 7 వార్డులలో నగర పంచాయితీ సిబ్బందిచే పర్యటించి ప్రజలకు స్వచ్ఛ భారత్, బహిరంగ మలవిసర్జన చేయరాదని అవగాహాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నర్సింహ్మా, కౌన్సిలర్లు కంకణాల పుల్లయ్య, జడ శ్రీనివాస్, మీసాల కిరణ్‌కుమార్, శానీటరీ ఇనెస్పెక్టర్ సూర్యానారాయణ, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషిచేయాలి


సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

నల్లగొండ టౌన్, జనవరి 3 మనం న్యూస్:సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్ అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే 107వ జయంతి సందర్భంగా పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాటా ్డారు. దేశంలోని తొలి ఉపాధ్యా యురాలు సావిత్రిబాయి అని కొనియాడారు. బాల్యవి వాహాలను అరికట్టడానికి, స్త్రీలలో అక్షరాస్యత పెంచడానికి ఆమె కృషి చేశారన్నారు. మహారా ష్ట్రలోని పూనేలో ఆమె బాలికల కోసం పాఠశా లలను స్థాపించిందన్నారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రాజు, కార్యదర్శి లక్ష్మణ్, పరమేష్, రవి, నవీన్, పల్లవి, సంధ్య తదితరులు


సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

సావిత్రిబాయి చూపిన మార్గం నేటికి అనుసర నీయమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సిరసలవాడ నర్సింహ్మా అన్నారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త అయిన జ్యోతిరావు పూలే వద్ద చదువు నేర్చుకున్నారన్నారు. కుల నిర్మూలనకు, మహిళల్లో అక్షరాస్యత పెంచడానికి ఆమె కృషి చేశారన్నారు. సావిత్రి జీవిత విశేషాలను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని ప్రధానమైన కూడళ్లలో ఏర్పాటు చేయాలన్నారు. సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముం దు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిలకరాజు చెన్నయ్య, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నరేష్, కార్యదర్శి వెంక టాచారి, నాయకులు ప్రశాంత్, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో

సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటే శ్వర్లు మాట్లాడుతూ నేటి విద్యార్థులు సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవా లన్నారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిలో

నాంపల్లి, జనవరి 3 మనం న్యూస్:ప్రతి స్త్రీకి చదువుకునే హక్కు ఉందని దాని కోసం మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా పోరాడిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని టీమాస్ జిల్లా నాయకులు నాంపల్లి చంద్రమౌళి, గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం యువజన సంఘాలు టీమాస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో స్త్రీ విద్యను నిషేదించిన ఆరోజుల్లోనే వారికి విద్య నేర్పించేందుకు పాఠశాలలను ప్రారంభించిన మహిళ అని కొనియాడారు. అగ్ర వర్గాల వారు ఆమెపై పేడ చల్లిన ఆమె వెనుకడుగు వేయకపోగా వితంతు స్త్రీలకు ఆత్మవిశ్వాసం కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 3ను రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని టీమాస్ డిమాండ్ చేస్తుంది. ఆనంతరం ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడే కిషన్‌రావు, బీసీ సంఘాలు, నాయకులు వెంకటయ్య, వీఆర్‌ఏలు గిరి, కె.యాదగిరి, మేకల యాదయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్‌లో

నల్లగొండ టౌన్, జనవరి 3 మనం న్యూస్:సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం నేటి యువతి యువకులకు ఆదర్శనీయమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నూకల నర్సింహ్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆపార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి 187వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి సమాజంలో ఉన్న సాంఘీక దురాచారాలను పోగొట్టడానికి సావిత్రి, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పోరాటాలు నిర్వహించారన్నారు. స్త్రీలలో అక్షరాస్యత పెంచడానికి ఆమె పాఠశాలను స్థాపించి పాటాలు బోధించేవారన్నారు. సత్యశోదక్ సమాజ్ సంస్థను ఆమె స్థాపించి ప్లేగు వ్యాధి ప్రభలిన ప్రాంతాలలో సేవలు అందించారన్నారు. ఆమె లేకపోయిన ఆమె ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతకు ముందు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్, పెరిక మునికుమార్, వెంకట నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనుల సమీక్ష సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

తిరుమలగిరి, జనవరి 03, మనం న్యూస్: ఎన్ఆర్ఇజీఎస్ ద్వారా ఉపాధి హామీ పనులను వేగంగా పూర్తి చేయాలని ఎంపిపి కొమ్మినేని సతీష్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ మరుగుదొడ్ల నిర్మాణం పై ప్రజల్లో అవగాహన కల్పించి 2018 చివరికల్లా లక్ష్యాన్ని పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఉమేష్, సూరిండెంట్ హరిప్రసాద్, ఏపివో రవిందర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గీతాకార్మికుడు మృతి

చండూరు, జనవరి 03, మనం న్యూస్: తాడి చెట్టుపైనుండి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన సంఘటన మండలంలోని తాస్కానిగూడెంలో చోటుచే సుకుంది. పూర్తి వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొంపల్లి అంజయ్య వృత్తి రిత్యా గీతకార్మికుడు రోజువారి విధుల్లో భాగంగా గత మూడు రోజుల క్రితం అంజయ్య తాడిచెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్ తరలించి ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

గీతా వృత్తిని పరిశ్రమగా గుర్తించేందుకు ప్రభుత్వం కృషి

- మంత్రి జగదీశ్‌రెడ్డి


చిన్నారులకు చిన్నారులకు కేక్‌తినిపిస్తున్న మంత్రి

ఆత్మకూర్(ఎస్), జనవరి 3, మనంన్యూస్: ఆరోగ్యానికి ఎలాంటి హానిచేయని కల్లుగీత వృత్తిని ప్రభుత్వం పరిశ్రలుగా గుర్తించేందుకు కృషిచేస్తుందని రాష్ట్ర విద్యుత్, దళిత అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని నెమ్మికల్‌లో గీతాకార్మికులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ కల్లుగీతా కార్మికులను రాష్ట్ర ప్రోత్సహిస్తూ సంక్షేమ పథకాలతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతుందన్నారు. మగవారి కంటే మహిళలు శ్రమతో ఎక్కువగా పాలు పంచుకొని కుటుంబాలను ఉన్నతస్థాయికి తీసుకొస్తుంటారని వారిపేరు మీదనే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని తెలిపారు. అంతకు ముందు నెమ్మికల్‌లో పిజిఎస్ పాఠశాలలో వరల్డ్ స్వచ్ఛంద సంస్థద సంస్థ ఏర్పాటుచేసిన అనాథ బాలికల సానుభూతిదినం, పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొని కేక్‌కట్‌చేశారు. అనాథ పేద విద్యార్థులను గుర్తించి ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. వరల్డ్ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాకి కృపాకర్‌రెడ్డి, సర్పంచ్ గోపగాని సత్యం, ఎంపిపి కసగాని లక్ష్మి, ఎంపిటిసి గంగరబోయిన రేణుక, కమిటి చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, దండుమైసమ్మ దేవాలయ చైర్మన్ బెల్లంకొండ యాదగిరి, పూలమ్మ, మడ్డి విజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ జిల్లా కార్యవర్గం ఎన్నిక


ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం

నల్లగొండ టౌన్, జనవరి 3 మనం న్యూస్:టిఎన్‌జిఒ జిల్లా కార్యవర్గాన్ని బుధవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షునిగా ఎడుదొడ్ల వెంకట్‌రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రవణ్‌కుమార్, అసోసియేషన్ అధ్యక్షునిగా విశ్వేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులుగా నర్సింహ్మాచారి, లక్ష్మణమూర్తి, మాధవి, దయాకర్‌రెడ్డి, దుర్గా మల్లేశ్వరి, కిరణ్‌కుమార్, దయాకర్‌రావు, శ్రీనివాసులు, కోశాధికారిగా ఎం.కమలాద్రి, జాయింట్ సెక్రటరీలుగా పాండునాయక్, ఎండి జాఫర్, రమాదేవి, విజయ్‌కృష్ణ, మోహనస్వామి, సురేష్ కుమార్, అబ్దుల్ కలీమ్, సునిత, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్, పబ్లిసిటి సెక్రటరీగా లింగస్వామి, ఆఫీస్ సెక్రటరీగా బాస్కర్, స్పోర్ట్స్ సెక్రటరీగా జావిద్, ఉమెన్ సెక్రటరీగా రమాదేవి, కల్చరల్ సెక్రటరీగా శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా అబీబ్, గోవర్ధన్‌రెడ్డి, రమ్యసుధ, లక్ష్మమ్మ, రామకృష్ణారెడ్డి, లక్ష్మణ్, రాజేష్, రవికిరణ్, సతీష్, కరుణశ్రీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకట్ రాంరెడ్డి, శ్రవణ్‌కుమార్‌లు మాట్లాడుతూ టిఎన్‌జిఓ సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఫెన్సింగ్ సెలెక్షన్ ట్రయల్స్

హైదరాబాద్: అండర్-20 పురుషులు, మహిళల జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే జట్టు ఎంపిక కోసం తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తోంది. సెలెక్షన్ ట్రయల్స్ గురు, శుక్రవారాల్లో (2018 జనవరి 4, 5 తేదీల్లో) రంగారెడ్డి జిల్లా షామీర్‌పేట్‌లోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌లో ఈ సెలెక్షన్ ట్రయల్స్ జరగనున్నాయి. ఆసక్తిగల ప్లేయర్స్ ఆధార్ కార్డ్, బర్త్ సర్టిఫికెట్, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఉదయం 9 గంటలకు శాట్స్ ఫెన్సింగ్ కోచ్ డి. భవాని ప్రసాద్‌కు (సెల్ నంబర్ 90419 80699) రిపోర్ట్ చేయాలి. పైన చెప్పిన ఫెన్సింగ్ పోటీలు ఈ నెల 9 నుంచి 12వ తేదీ వరకు బెంగళూరులో జరగనున్నాయి.



స్పోర్ట్స్ రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ బుధవారం ఎల్‌బీ స్టేడియంలోని తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ భవన్‌లో క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రంగారావ్, కార్యదర్శి ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం

దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్: సమాజ అభ్యున్నతికి కీలకమైన విద్య, సామాజిక అభివృద్ధి మొదలైన అంశాల మెరుగుకోసం పరితపించే నూతన పట్టభద్రులు మరియు కొన్ని సంవత్సరాల వృత్తి నైపుణ్యాల అనుభవాన్ని కలిగిన పట్టభద్రులను అజీం ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం తన రెండుసంవత్సరాల పూర్తి కాల వ్యవధి కలిగిన (ఎంఏ. విద్య, ఎంఏ. సామాజిక అభివృద్ధి, ఎంఏ పౌర విధానాలు (ప్రభుత్వ పాలన) మరియు ఒక సంవత్సరం పూర్తి కాల వ్యవధి కలిగిన (ఎల్ఎల్ఎం, సామాజిక అభివృద్ధి మరియు న్యాయశాస్త్రం) కోర్సులకై దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. భారతదేశంలో విద్య మరియు సామాజిక అంశాలలో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా సమర్ధవంతమైన, అంకిత భావం కలిగిన అధినాయకులను తయారుచేయడమే ఈ కోర్సుల ఉద్దేశం. విశ్వవిద్యాలయం యొక్క విలక్షణమైన మరియు ప్రత్యేకమైన అభ్యసనానుభావాల ద్వారా మీరు ఎంచుకొన్న కోర్స్ పాఠ్యప్రణాళిక సమగ్ర అవగాననాను ఏర్పరుస్తుంది. దాదాపు 100 కంటే ఎక్కువగా ఇంటర్ డిసిప్లినరీ మరియు ఇతివృత్త ప్రాతిపాదికన ఐచ్చికాంశాలు, అన్నిటికీ మించి మీ కోర్సుని మీరే నిర్మించుకోగల అవకాశం ఇండిపెండెంట్ స్టడీ ద్వారా లభిస్తుంది. పలు మార్లు నిర్వహించే పర్యటనలు, క్షేత్ర స్థాయిలో పరిశోధనలు, శిక్షణా అవకాశాలను కల్పించడం, స్వతంత్రంగా ప్రాజెక్టు పనులను ప్రోత్సహించడం లాంటి ప్రయోగాలతో సమ్మిళితం చేసిన అభ్యసనానుభావాలను ప్రతివారం అందిస్తారు. ఇవే కాకు ఒడా కళలు, సంగీతం, సినిమా, సాహిత్యం మొదలగు అంశా ల్లో అనుబంధ కోర్సులు ఉంటాయి. అలాగే కార్యశాల (వర్క్ షాప్) సమావేశాలు, నిపుణులతో ఉపన్యాసాలు మొదలగు కార్యక్రమాల ద్వారా కూడా ఒక విలక్షణమైన అభ్యసనా అవకాశాలను కల్పిస్తారు. తల్లిదండ్రుల ఆదాయం, కులం మరియు లింగభేదం ఆధారంగా బడుగు మరియు అణ గారిన వర్గాల నుండి వచ్చే విద్యార్ధులకు బాసటగా నిలవ డానికి ఈ విశ్వవిద్యాలయం తగినంత నిబద్ధతను కలిగి ఉంది. అవసరమైన వారికి పూర్తిగా లేదా పాక్షికంగా ఉపకార వేతనాలను అందించి ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుంది.

శారా ఖాన్‌కు శాట్స్ చైర్మన్ అభినందన



హైదరాబాద్: ఇండియా తైక్వాండో ఫెడరేషన్ వారి అధ్వర్యంలో డిసెంబర్ 29 నుండి 31 వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బిలాస్పూర్ పట్టణంలో నిర్వహించిన 37వ నేషనల్ జూనియర్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన కుమారి మసీరా శారా ఖాన్ (15 సంవత్సరాలు) స్వర్ణ పతకం గెలిచింది. ఈ చాంపియన్‌షిప్‌లో తొలిసారి తెలంగాణ రాష్ట్రం నుండి 63 - 68 కిలోల విభాగంలో ఆమె ప్రాతినిధ్యం వహించింది. గురువారం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని శారా ఖాన్ చైర్మన్ కార్యాలయంలో కలిసింది. ఈ సందర్భంగా కుమారి మసీరా శారా ఖాన్‌ను వారు అభినందించి ఘనంగా సన్మానించారు. త్వరలో జరగబోయే అంతర్జాతీయ తైక్వాండో పోటీలలో శారా ఖాన్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించబోతోంది.

మరోవైపు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి అధ్వర్యంలో డిసెంబర్ 20 నుండి 25 వరకు తెలంగాణ రాష్ట్రం, నల్గొండ పట్టణంలో నిర్వహించిన 63 వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017లో రాష్ట్ర తైక్వాండో జట్టు ఆటగాళ్లు వివిధ విభాగాల్లో 3 వెండి, 5 కాంస్య పతకాలు సాధించారు. గురువారం ఈ బృందం కూడా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డిని చైర్మన్ కార్యాలయంలో తమ పతకాలతో కలిశారు. వీరిని కూడా శాట్స్ చైర్మన్, ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు.



ఈ సందర్భంగా శాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ తైక్వాండో క్రీడ వల్ల కేవలం శరీర సామార్థ్యం, సెల్ఫ్ డిఫెన్స్ మాత్రమే కాక మనిషికి మానసిక ఉల్లాసం కూడా పెరిగి పట్టుదల, పోరాట పటిమలు కూడా చేకూరుతాయాని తద్వారా నాయకత్వ లక్షణాలు, సేవా గుణాలు అలవడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు యం. శ్రీనివాస్ మాట్లాడుతూ ఫిబ్రవరి 09, 10, 11 తేదిలలో గచ్చిబౌలి స్టేడియంలో, జాతీయ స్థాయి సీఎం కప్ ఓపెన్ ఇన్విటేషన్ టోర్నమెంట్ నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. మరియు ఈ టోర్నమెంట్లో పలు రాష్ట్రాల నుండి 2000 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. రంగారావు, తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు యం.శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి, కే. సరోర్జం, ఉమ్మడి కార్యదర్శి, డి.గణేష్, కోచ్ సురేందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

63 వ నేషనల్ స్కూల్ గేమ్స్ తైక్వాండో చాంపియన్‌షిప్-2017 లో పతకాలు సాధించిన క్రీడాకారులు.

1) నందిశ్వర్ - 21-23 కిలోల విభాగం - వెండి పతకం.
2) హన్షిక సింగ్ - 24-26 కిలోల విభాగం -వెండి పతకం.
3) హిమాన్షు - +50 కిలోల విభాగం - వెండి పతకం.
4) శివ్ క్రిష్ - 25-27 కిలోల విభాగం - కాంస్య పతకం.
5) నైనా బాల్ - 18-20 కిలోల విభాగం - కాంస్య పతకం.
6) యస్.రమ్య - 22-24 కిలోల విభాగం - కాంస్య పతకం.
7) త్రిలోక్ - 32-35 కిలోల విభాగం - కాంస్య పతకం.
8) అక్షిత్ - 36-38 కిలోల విభాగం - కాంస్య పతకం.
9) సంతోష్ - -18 కిలోల విభాగం - కాంస్య పతకం.



తెలంగాణ జట్లకు రజతం

జాతీయ జూనియర్ ఫిస్ట్ బాల్ చాంపియన్‌షిప్

హైదరాబాద్: జాతీయ జూనియర్ ఫిస్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు చెందిన బాలబాలికల జట్లు రజత పతకాన్ని కైవసం చేసుకున్నాయి. బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్‌లో జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో తెలంగాణ బాలుర జట్టు 5-11, 9-11తో తమిళనాడు చేతిలో, బాలికల జట్టు 7-11, 11-9, 8-11తో హిమాచల్‌ప్రదేశ్ జట్టు చేతిలో ఓటమిపాలయ్యాయి. టీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వేణుగోపాల చారి ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిస్ట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కరమ్‌సింగ్ కూడా పాల్గొన్నారు. ఈ పోటీలు డిసెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు జరిగాయి.



విన్‌షూర్‌ను ప్రవేశపెట్టిన అపోలో మ్యూనిచ్

హైదరాబాద్: కస్టమర్లకు మరింత విలువతో కూడిన సేవలు అందించడంలో భాగంగా అపోలో మ్యూనిచ్ హెల్త్ ఇన్సూరెన్స్ విప్లవాత్మక హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్ 'హెల్త్ వాలెట్'ను ప్రవేశపెట్టడం ద్వారా 'విన్‌షూర్' నూతన విభాగాన్ని సృష్టించింది. డబ్బుకు విలువ, సౌలభ్యం, గొప్ప సేవలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానంగా ఈ ఉత్పాదన రూపుదిద్దుకుంది. సాధారణ ఆరోగ్య బీమా పాలసీలు అందించని హస్పిటలైజేషన్ మరియు ఓపీడీ వ్యయాలను ఇది కవర్ చేస్తుంది. అంతేగాకుండా పాలసీని తదుపరి సంవత్సరాల్లో కొనసాగించడాన్ని అందుబాటులో ఉంచుతుంది. కంపెనీ ప్రచారకర్తగా బాలీవుడ్ సెలెబ్రెటీ ఫర్హన్ అఖ్తర్‌ను ప్రకటించడం విశేషం.

బంగారు తెలంగాణలో
ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- ఆడబిడ్డల సంతోషం కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేయడానికి అయిన తెలంగాణ ప్రభుత్వం సిద్ధం
- సంక్షేమ పథకాల అమలులో భారత దేశంలో మొదటిస్థానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- కలెక్టరేట్ కార్యాలయంలో 196 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ
- మంత్రి జగదీశ్‌రెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, మనంప్రతినిధిః ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను నెరవేరుస్తూ దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందని రాష్ట్ర విద్యుత్, దళిత అభివృద్ధి శాఖల మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని 196మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచనలు చేశారన్నారు. తల్లితండ్రులకు ఆడపిల్ల పుడితే భారం కాకూడదనే ఉద్దేశంతో ఆడపిల్లల పెళ్లి సమయంలో రూ.51వేలను అందివ్వాలని సంకల్పించినట్లు తెలిపారు. ప్రస్తుత కాలంలో పెరిగిన ఖర్చులను దృష్టిలో ఉంచుకొని రూ. 75వేలు పెంచారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమ్మకం కలిగించేలా ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం అయిన మహిళలకు మగబిడ్డ పుడితే రూ. 12వేలు, ఆడపిల్ల పుడితే రూ.13వేలు అందివ్వడంతో పాటు 16రకాల వస్తువులతో కూడిన కెసిఆర్‌కిట్‌ను అందిస్తూ దేశంలోనే ఏ ప్రభుత్వం అమలు చెయ్యని సంక్షేమ పథకలతో ముందున్నదన్నారు. 40ఏళ్లుగా ప్రభుత్వ హాస్టళ్లలో పురుగుల అన్నంతో పుట గడుపుతున్నా విద్యార్థులకు సన్నబియ్యం భోజనం ఏర్పాటుచేశారని తెలిపారు. మహిళల ఆత్మ గౌరవం నిలబెట్టేందుకు కుటుంబ ఆరోగ్యాన్ని నిలబెట్టేందుకు రూ.40వేల కోట్లతో మిషన్ భగీరథ ద్వారా రాష్ట్రంలోని ఇంటింకి తాగునీరు అందించేందుకు సిద్దంచేశామని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలోని 6000వేల మందికి రూ.36 కోట్ల కళ్యాణ లక్ష్మి, షాధీముబారక్ చెక్కులను అందించినట్లు తెలిపారు. మహిళల ఆత్మగౌరవం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మంత్రి సహకారంతో జిల్లాలోని పిహెచ్‌సిల అభివృద్ధికి రూ.2కోట్ల నిధులు ఖర్చుచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వై. వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ డి. సంజీవరెడ్డి,ఆర్డీవోమోహన్‌రావు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు,తహశీల్దార్లుతదితరులున్నారు.

బ్లాస్టింగ్ పేళ్ళులతో దద్దర్లిపోతున్న తండావాసులు

- ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గిరిజనుల జీవనం
- తాజాగా బుధవారం బ్లాస్టింగ్‌తో రాయి పేలి మహిళకు గాయాలు
- గిరిజనుల ఆందోళన



రాయి తగిలి సొమ్మసిల్లి పడిపోయిన మహిళ



క్రషర్‌మిల్లు వద్ద నిరసన తెలుపుతున్న గిరిజనులు

నాగారం, జనవరి03మనం న్యూస్: ప్రభుత్వం నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టానుసారంగా బ్లస్టింగ్ చేస్తుండటంతో రాళ్ళు పేలి మిద పడుతుండటంతో మండలంలోని డి. కొత్త పల్లి గ్రామపంచాయతీ ఆవాసం మాణిక్య తండా గిరిజనులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. బుధవారం బ్లాసింగ్ పేలుడుతో రాయి మహిళకు తగిలి సొమ్మసిల్లి పోయిన సంఘటన మండల కేంద్రంలో చేటుచేసుకుంది. దీంతో గిరిజనులు క్రషర్ మిల్లు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ బ్లాస్టింగ్‌తో రాళ్ళు పేలి తండాపై పడుతుండటంతో నిత్య ప్రాణాలాలను అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నామని చెప్పారు. తాజాగా రాయి పేలి తండాకు చెందిన జాటోతు మక్కమ్మకు తగలింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రతి నిత్యం జరిగే బ్లాస్టింగ్‌లతో భయాందోళనకు గురవుతున్నామని తండా వాసులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి మిల్లుపర్మిషన్‌ను రద్దు చేసి మాప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. ధర్నా చేసిన వారిలో భుక్యా మల్లేష్, ధరావత్ దస్రం, ధరావత్ బీముడు, సెద్యులు, కృష్ణ, లింగస్వామి, బిక్షం, ఈశ్వర్, హరిలాల్, లచ్చిరాం, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై మహిళ మృతి

తిరుమలగిరి, జనవరి 03, మనం న్యూస్ : మండల పరిధిలోని జలాల్‌పురంలోని రాఘవాపురంకు గ్రామానికి చెందిన ధరావత్ మల్లి (45) బుధవారం పాముకాటుకు గురై మరణించింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కంది చేను కోస్తుండగా పాము కరిచిందని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందని తెలిపారు. మృతురాలికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయిలు ఉన్నారు.

ఎన్ఆర్ఐల ఆర్థిక సహాయం



బాధితునిడి ఎన్ఆర్ఐల ఆర్థిక సహాయం

నాంపల్లి, జనవరి 3 మనం న్యూస్:మండల కేంద్రానికి చెందిన సీనియర్ పత్రికా విలేకరి పిల్లలమర్రి రాధకృష్ణ గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యతో ఆనారోగ్యం భారిన పడడంతో విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐలు బుధవారం రాధకృష్ణ ఇంటికి వెళ్లి బాధితున్ని, వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిన్న వయస్సులో ఇలాంటి వ్యాధి రావడం బాదకరమని వాట్సప్‌లో చూసి వెంటనే స్పందించినట్లు తెలిపారు. నాంపల్లి మండలంలో ఫ్లోరోసిస్ పై సర్వే చేస్తున్నట్లు తెలిపారు. బాధితుడికి కిడ్నీ మార్పిడి కోసం పంచాయతీ రాజ్ మంత్రి కేటీఆర్ కూడ సింటు చేసినట్లు తెలిపారు. ఎన్ఆర్ఐల తరుపున రాధకృష్ణకు అన్ని విదాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆనంతరం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు రమేష్‌దేరా, జలగం సుధీర్, సద్గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల షీటీంల
పాత్ర ఎనలేనిది

- ఎస్పీ శ్రీనివాసరావు

నల్లగొండ/మనం ప్రతినిధి:మహిళల రక్షణ షీటీం పాత్ర ఎనలేనిదని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. షీటీం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను బుధవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను నివారించడంలో షీటీంలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఆకతాయుల వల్ల జరిగే ఇబ్బందులను షీటీంకు తెలియజేయాలన్నారు. లేకపోతే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు ఫోన్‌చేయాలని, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. అలా చేసిన వెంటనే షీటీం వారు కాని, దగ్గరలోని పోలీస్‌స్టేషన్ సిబ్బంది కాని సంఘటన స్థలానికి చేరుకొని ఆకతాయిలను అదుపులోకి తీసుకొని వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తారన్నారు. ముఖ్యంగా బస్టాండ్, మహిళ కళాశాలల వద్ద, షాపింగ్ మాల్‌ల వద్ద షీటీంలు అప్రమత్తమై తిరుగుతాయన్నారు. విద్యార్థినిలు, మహిళలు నిర్భయంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పద్మనాభరెడ్డి, మహిళ పోలీస్‌స్టేషన్ సిఐ, షీటీం జిల్లా ఇన్‌చార్జీ అనురాధ, ఎస్ఐ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

యువత దేశ అభివృద్ధిలో
భాగస్వామ్యం కావాలి

నల్లగొండ రూరల్, జనవరి 3 మనం న్యూస్:యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని డిఎస్‌డిఓ మక్బూల్ అహ్మద్, క్షేత్రప్రచార శాఖ జిల్లా అధికారి గుత్తా కోటేశ్వర్‌రావులు అన్నారు. నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో అభినవ్ యూత్ అసోసియేషన్ సహకారంతో బుధవారం పట్టణంలో యువకులకు యువ నాయకత్వం అనే అంశం పై శిక్షన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత సామాజిన బాధ్యతను కలిగి ఉండాలన్నారు. దేశభక్తిని కలిగి ఉండి రాబోయే తరానికి ఆదర్శంగా ఉండాలన్నారు. యువకులకు ఇలాంటి శిక్షన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో సామాజిక మార్పు రావడమే కాక బాధ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వైకె ప్రోగ్రాం ఇన్‌చార్జీ ఎ.యాదగిరి, టీడీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మిర్యాల యాదగిరి, దాయం భూపాల్‌రెడ్డి, నిడమనూరు మార్కెట్‌కమిటి డైరెక్టర్ రుద్రాక్షి నర్సింహ్మ, అభినవ యూత్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంజి రాజేందర్, రెడ్డిపల్లి రమేష్, వివిద సంఘాల నాయకులు, వాలంటరీలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



సావిత్రబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పిస్తున్న ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్

భానుపురి, జనవరి 3, మనంన్యూస్ : సావిత్రిబాయి పూలే 187 జయంతిని బిసి సంక్షేమ జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నర్సింహ్మా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్ పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 150సంవత్సరాల క్రితమే బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం తన భర్త పూలేతో కలిసి ప్రజాసేవలో అంకితమై మరణించే వరకు పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కుటుంబం అభివృద్ధి చెందాలంటే స్త్రీకి విద్య రావాలనే సంకల్పంతో అగ్రవర్ణల వారు ఎన్నో అవమానాలకు గురిచేసినా జ్యోతిరావ్‌పూలే సావిత్రబాయి పూలేకు విద్య నేర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వై . వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్మన్ నేరేళ్ల లక్ష్మి, కౌన్సిలర్లు అనంతుల మల్లేశ్వరి, పిండిగ వనజా, ఎల్గూరి జ్యోతి, పోలెబోయిన రాధిక, కళ్లెపల్లి మహేశ్వరి, ఆకుల లవకుశ, పూర గాయత్రి, వసంత సత్యనారాయణపిళ్లై, భూపతి నారాయణగౌడ్, కందాల భాస్కర్, ఉప్పల మధు, కంచుకొమ్ముల వెంకట్, దూలం నగేస్, బొర్రె వెంకటేశ్వర్లు, యలగందుల సుదర్శన్, బత్తుల రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి ముల్కలపల్లి రాములు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హస్సేన్, న్యాయవాది శిశీధర్, వెంకన్న, శశీకాంత్, గోదర భారతమ్మ రంగారెడ్డి, పద్మ, కౌసల్య, భారతమ్మ, వర్దెల్లి శ్రీహరి, తాహేర్‌పాషా, రామకృష్ణ, బీరవోలు శేఖర్‌రెడ్డి, విరేంద్ర, నాగరాజు, రమేష్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో...

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంతో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బైరు వెంకన్నగౌడ్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కుల, మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన సేవా స్వరూపిణి సావిత్రి బాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పల మధుయాదవ్, నాయకులు రావుల రాంబాబు, యలగందుల సాయినేత, ఆలేటి మాణిజ్యం సంపత్, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బిసి సంక్షేమ సంఘం నాయకులు



సీయం సహాయనిధి చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సీఎం సహాయనిధి ప్రజలకు వరం : ఎమ్మెల్యే

చండూరు, జనవరి 03, మనం న్యూస్: తెలంగాణలో ప్రజలకు సియం సహాయనిధి పథకం వరంలాంటిదని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మండల పరిదిలోని గట్టుప్పల, పుల్లెంల, చండూరు గ్రామాలకు చెందిన తిరందాసు శారద, ముక్కాంల నర్సింహ్మా, తాడిశెట్టి నర్సమ్మలు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు దవాఖానల్లో చికిత్స చేయించుకున్నారు. వారు సహాయనిధికి దరఖాస్తు చేసుకోగ ప్రభుత్వం నుండి మంజూరి అయిన చెక్కులను ఎమ్మెల్యే బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కన్నా భిన్నంగా ప్రజా సంక్షేమమే ప్రధాన ద్యేయంగా పనిచేస్తున్న ఏకైక సియం కేసిఆర్ అన్నారు. సియం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందజేసేందుకు కార్యాచరణతో పనిచేస్తున్న మనసున్న మహారాజు కేసిఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి తోకల వెంకన్న, మాజీ జడ్‌పిటిసి నామని గోపాల్, యంపిటిసి బండారు చంద్రయ్య, గోపిడి వెంకట్ రెడ్డి, కోడి వెంకన్న, చెరుకు రాజు, రాఘవేందర్, రాములు, వెంకట్‌గౌడ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరిక





పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నాగారం, జనవరి 3, మనం న్యూస్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పసూనూరు ఆవాసం శాంతినగర్‌లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. ఈసందర్బంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తునన్నారు. ప్రభుత్వం గ్రామాలకు అందించే 15లక్షలతో సీసీ రోడ్డును పసునూరు, శాంతినగర్, లక్ష్మాపురం గ్రామంలో నిర్మించనున్నట్లు తెలిపారు. పసునూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ గుగులోతు సుజాత రవీందర్, చిప్పలపల్లి శేఖర్‌తో పాటు సుమారు 200 మంది టీఆర్ఎస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పేరాల పూలమ్మ, మండల అధ్యక్షుడు గుండగాని అంబయ్యగౌడ్, రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ పానుగంటి నర్సింహారెడ్డి, టీఆర్ఎస్ మండల నాయకులు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, పొదిల రమేష్‌గౌడ్, సుభాష్‌రెడ్డి, ఎంపీటీసీ కేసగాని అంజయ్య, వంగూరి శ్రీనివాస్, వేముల రాంమ్మూర్తి, దోమల బాలమల్లు, కాశి వెంకటేశ్వర్లు, అనంగందుల శ్రీనివాస్, ఎస్‌కే హుస్సేన్, బడేసాబ్, కరీమ్, పొదిల సెెదులు, చారి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

తిరుమలగిరి, జనవరి 03, మనం న్యూస్ : సామాజిక సంఘసంస్కర్త, భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, వీరవనిత సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాన్ని బిసి సంక్షేమ సంఘం–పూలే అధ్యయన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పూలే అధ్యయన వేదిక అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపాలంటే స్త్రీ విద్య ద్వారానే సాధ్యమని భావించి దేశం మొట్టమొదటసారిగా స్త్రీ విద్య ఆవశ్యకత కోసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. ఇందుకోసం స్త్రీలకు ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించిన మహనీయురాలు సావిత్రిభాయి పూలే అని అన్నారు. అనంతరం బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు నల్ల చక్రపాణి మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళలు సమస్త సమస్యలను పరిష్కరించుకోగలరని, సతీసహగమనం రూపుమాపాలని, వితంతు పునర్వివాహలును ప్రోత్సహించాలని, కుల దురాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ధీశాలి అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తిగా నేటితరం మహిళలు ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు, అంబటి మహేష్, చిలుక ప్రకాష్ యాదవ్, శ్యాం, యాదగిరి, ఉపేందర్, రమేష్, రాము, కళాశాల విద్యార్థినులు సంధ్య, జయశ్రీ, మమత తదితరులు పాల్గొన్నారు.